RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :289 శనివారం , ఫిబ్రవరి 14, 2026, పేజీలు -20 వెల :5/-

## మున్సిపల్ ఎన్నికల ఫలితాల పై హర్షం వ్యక్తం

తెలంగాణ పత్రిక ప్రతినిధి

ప్రజల ఆశీర్వచనంతో కాంగ్రెస్ జయభేరి మోగించింది. ఈ విజయాన్ని బాధ్యతగా తీసుకుని సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్తాం సీఎం రేవంత్ రెడ్డి నుంచి కాంగ్రెస్ కార్యకర్తల వరకూ సమిష్టి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. - మంత్రి పొన్నం ప్రభాకర్

## మున్సిపల్ ఎన్నికల విజయం వేళ ప్రియాంక గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ

### మున్సిపల్ ఎన్నికల్లో విజయం పై ప్రియాంక గాంధీ అభినందన

- సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే ప్రజలు పట్టం కట్టారన్న ముఖ్యమంత్రి
- ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనమన్న మల్లు భట్టివిక్రమార్క



తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన వేళ, తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీతో భేటీ అయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ భారీ విజయం సాధించడంపై వారి మధ్య చర్చ జరిగింది. అత్యధిక మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దక్కించుకోవడం పై హర్షం వ్యక్తం చేసిన ప్రియాంక గాంధీ... రేవంత్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి అభినందనలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరించారని ఈ సందర్భంగా ప్రియాంక గాంధీతో రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ గెలుపు పై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క స్పందించారు. రెండున్నరేళ్ల ప్రజాపాలనకు ఈ ఫలితాలు నిదర్శనమని అన్నారు.

# హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : తెలంగాణ వ్యాప్తంగా 7మున్సిపల్ కార్పొరేషన్‌లు, 116 మున్సిపాలిటీ లకు బుధవారం ఎన్నికలు జరుగగా.. శుక్రవరాంఓట్ల లెక్కింపు పక్రియ కొనసాగుతోంది. మొత్తం 136 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరుగుతోంది. మధ్యాహ్నం 3 గంటల వరకు వెల్లడి అయిన ఫలితాల ప్రకారం.. కాంగ్రెస్ పార్టీ 90కి పైగా మున్సిపాలిటీల్లో, బీఆర్ఎస్ 24 మున్సిపాలిటీల్లో విజయాలు సాధించాయి. అయితే పలు చోట్ల అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మధ్య గట్టిపోటీ నడుస్తోంది. ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్ అందుకోక కొన్నిచోట్ల హంగ్ ఏర్పడింది. దాంతో ఆయా మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్‌కు తెరలేచింది. మ్యాజిక్ ఫిగర్ కోసం అప్పుడే బేరసారాలు మొదలయ్యాయి. చైర్ పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో స్వతంత్రులు, ఎక్స్ అఫిషియో సభ్యులు - మిగతా2లో




## రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు

### మరింత పటిష్టం కానున్న భారత్ రక్షణ రంగం

తెలంగాణ పత్రిక ప్రతినిధి : భారత రక్షణరంగ పటిష్టత దిశగా మరో కీలక ముందడుగు పడింది. రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలుకు రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో డిఫన్స్ అక్విజిషన్ కౌన్సిల్ సుమారు రూ. 10,000 కోట్ల ఒప్పందానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. - మిగతా2లో




## మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

### ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ కింద పోటీ చేసి విజయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి :తెలంగాణలోని మున్సిపాలిటీ ఫలితాల్లో సంచలనం నమోదయ్యింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే చాలా మున్సిపాలిటీల ఫలితాలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత ఖాతాలో - మిగతా2లో



## శివరాత్రి 15 ఆదివారమే తేల్చి చెప్పిన పండితులు



తెలంగాణ పత్రిక ప్రతినిధి : పరమ శివుడి పవిత్రమైన పర్వదినం మహా శివరాత్రి. మహా శివరాత్రి రోజు ఉపవాసంతో జాగారం చేస్తే ఎంతో పుణ్యంగా భావిస్తారు హిందూవులు. - మిగతా2లో

## కాశ్మీర్‌తో కలిపి భారత్ మ్యాప్

### పాక్ గగ్గోలుతో తొలగించిన అమెరికా

తెలంగాణపత్రిక ప్రతినిధి

భారత్‌తో ట్రేడ్‌డీల్‌కు అంగీకారం కుదిరిన వేళ.. అమెరికా వాణిజ్య ప్రతినిధి భారత్ మ్యాప్ ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. దీనిపై పాకిస్థాన్ గగ్గోలు పెట్టింది - మిగతా2లో






## నల్గొండ అంటే కాంగ్రెస్ అని రుజువు చేశారు

### నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక విజయం సాధించడం పట్ల రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కు అఖండ మెజారిటీని కట్టబెట్టిన నల్గొండ ప్రజలకు - మిగతా2లో

## హైదరాబాద్‌లో అక్రమ సరోగసీ రాకెట్ లేడీ డాక్టర్‌ను అరెస్ట్ చేసిన ఈడీ

- అక్రమ సరోగసీ కేసులో డాక్టర్ నమ్రతను అరెస్ట్ చేసిన ఈడీ
- మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు
- ఫిబ్రవరి 26 వరకు నిందితురాలికి జ్యుడీషియల్ రిమాండ్
- గతంలోనూ పలు కేసుల్లో అరెస్టయిన డాక్టర్ నమ్రత



తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన అక్రమ సరోగసీ రాకెట్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక చర్యలు చేపట్టింది. ఈ కేసుకు సంబంధించి మనీలాండరింగ్ ఆరోపణల పైను శుక్రవారం అరెస్ట్ చేసింది. డాక్టర్ అడుతూరు నమ్రత అనంతరం ఆమెను కోర్టులో అలియాస్ పచ్చిపల్లి నమ్రత హాజరుపరచగా, - మిగతా2లో



## అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

### మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి : మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వీరోచితంగా పోరాడాడారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశంసించారు. అధికార పార్టీ సామ, దాన, భేద దండోపాయాలు ప్రయోగించినా ప్రజల మనసును - మిగతా2లో



## సంగారెడ్డి, సదాశివపేటలో కాంగ్రెస్ హవా

తెలంగాణ పత్రిక ప్రతినిధి : సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సంగారెడ్డి మున్సిపాలిటీలో మొత్తం 38 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ 22 వార్డుల్లో విజయం సాధించింది. అలాగే బీఆర్ఎస్ 10, బీజేపీ 2 స్థానాల్లో గెలవగా.. ఇతరులు 4 వార్డుల్లో గెలిచారు. దీంతో చైర్మన్ పదవి కాంగ్రెస్ ఖాతాలోకి వెళ్లింది. సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో - మిగతా12లో

## చిట్యాలలో ట్రాన్స్ జెండర్ శ్వేత సుధాకర్ విజయం



తెలంగాణ పత్రిక ప్రతినిధి : రాష్ట్రంలో రెండు కార్పోరేషన్‌లు, 116 మున్సిపాలిటీలకు ఇటీవల పోలింగ్ జరిగింది. ఇవాళ కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల ఫలితాల్లో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. నల్గొండ జిల్లాలోని చిట్యాల మున్సిపాలిటీలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసిన ఓ ట్రాన్స్ జెండర్ విజయం సాధించారు. ట్రాన్స్‌జెండర్ శ్వేత సుధాకర్ చిట్యాల మున్సిపాలిటీలోని 1వ వార్డు నుంచి బరిలో దిగారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

### ఎక్కువ ఓట్లు..సీట్లు సాధించుకోగలిగాం

### ఫలితాల పై మీడియాతో రామచంద్రరావు



## రష్యా నుంచి 288 ఎస్-400 క్షిపణుల కొనుగోలు

-మొదటిపేజీ తరువాయి

ఫాస్ట్ ట్రాక్ పద్ధతిలో జరిగే ఈ కొనుగోళ్లలో 120 స్వల్ప శ్రేణి క్షిపణలు, 168 సుదీర్ఘ శ్రేణి క్షిపణలు ఉన్నాయి. ఇప్పటికే కాంట్రాక్ట్ జరిగిన మరో రెండు ఎస్-400 వ్యవస్థలు ఈ ఏడాది జూన్, నవంబర్‌లో భారత్‌కు అందనున్నాయి. ఆపరేషన్ సిందూర్' సమయంలో ఉపయోగించిన క్షిపణుల నిల్వలను పునరుద్ధరించడం, వాయి రక్షణ సామర్థ్యాన్ని పెంచుకోవడం తాజా కొనుగోళ్ల ముఖ్య ఉద్దేశంగా డిఫెన్స్ వర్గాలు తెలిపాయి. ఇదేవిధంగా చైనా, పాకిస్థాన్ సరిహద్దుల వద్ద భారత వాయు రక్షణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని, 400 కిలోమీటర్ల పరిధిలో వైమానిక ముప్పును సమర్ధవంతం గా ఎస్-400 వ్యవస్థ అడ్డుకుంటుందని పేర్కొన్నాయి. పాకిస్థాన్‌తో గత ఏడాది తలెత్తిన ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఎస్-400 వ్యవస్థ శత్రువుల వెన్నులో చలిపుట్టించింది. 314 కిలోమీటర్ల దూరంలోని పాక్ యుద్ధ విమానాన్ని కుప్పకూల్చింది. ఆదంపూర్, భుజ్ సెక్టార్లలో ఈ వ్యవస్థను మోహరించడంతో పాక్ గత్యంతరం లేని పరిస్థితుల్లో తమ యుద్ధ విమానాలను ఆఫ్ఘనిస్థాన్, ఇరాన్ సరిహద్దులకు తరలించాల్సి వచ్చింది. ప్రస్తుతం కొనుగోలు చేయనున్న 400 కి.మీ, 200 కి.మీ, 150 కి.మీ, 40 కిలోమీటర్ల శ్రేణి క్షిపణులు శత్రువుల విమానాలు, డ్రోన్ దాడులను సమర్ధవంతంగా తిప్పికొట్టగలవు.

## శివరాత్రి 15 ఆదివారమే తేల్చి చెప్పిన పండితులు

-మొదటిపేజీ తరువాయి

ఈ ఏడాది పండుగ ఏ రోజు వచ్చింది.. 15వ తేదీనా.. 16వ తేదీనా.. ఆదివారమా.. సోమవారమా అనే సందేహం చాలా మందిలో వ్యక్తం అవుతుంది. అందరూ 15వ తేదీనే మహారాత్రి అంటున్నా.. కొందరు మాత్రం 16వ తేదీ కదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. హిందూ మతంలో అత్యంత పవిత్ర పండుగల్లో ఒకటి అయిన మహాశివరాత్రి ఫిబ్రవరి 15వ తేదీ నాడు జరుపుకోవాలని పండితులు నిర్ణయించారు. చతుర్దశి తిథి ప్రారంభం: ఫిబ్రవరి 15 సాయంత్రం 5:04 గంటలకు ప్రారంభమై, తిథి ముగింపు: ఫిబ్రవరి 16 సాయంత్రం 5:34 గంటల వరకు ఉంటుంది. నిషిత కాల ముహూర్తం : ఫిబ్రవరి 15 12:09 నుండి 1:01 ఉంటుంది. హిందూ పండుగలను సాధారణంగా ఉదయ తిథి ..సూర్యోదయం.. ఆధారంగా జరుపుకున్నప్పటికీ, నిషిత కాలంలో చతుర్దశి వచ్చే రోజున మహాశివరాత్రిని జరుపుకుంటారు. ఈ నియమం ఆధారంగా, మహాశివరాత్రిని ఫిబ్రవరి 15న జరుపుకుంటారు. మహాశివరాత్రి రోజు అభిషేకం చేసేందుకు శుభ ముహూర్త సమయాలు మహాశివరాత్రి రోజు రాత్రి శివుని పూజకు అత్యంత పవిత్రమైన సమయం నిషిత కాలం అని పండితులు సూచిస్తున్నారు.

## కాశ్మీర్‌తో కలిపి భారత్ మ్యాప్

-మొదటిపేజీ తరువాయి

చివరకు అగ్రరాజ్య అధికారులకు నచ్చజెప్పి ఆ మ్యాప్‌ను తొలగింపజేశారు. కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాకిస్థాన్ చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. కశ్మీర్‌ను జీవనాడిగా చెప్తూ.. ఉగ్రవాదాన్ని ఎగదోస్తోంది. ఇలాంటి సమయంలో దాయాది పేర్కొంటున్నట్టుగా కాకుండా.. భారత్ మ్యాప్ ఉన్నది ఉన్నట్టుగా అమెరికా షేర్ చేసింది. దీన్నిచూసి తట్టుకోలేకపోయిన పాకిస్థాన్.. అమెరికా అధికారులను ఒప్పించి, దాన్ని తొలగించాలని ప్రాధేయపడటంతో వారు దానిని తొలగించారు. మ్యాప్ షేర్ చేయగానే తాము వెంటనే అగ్రరాజ్య అధికారులను సంప్రదించామని పాక్ విదేశాంగశాఖ ప్రతినిధి తాహిర్ అంద్రాబి వెల్లడించడమే ఇందుకు నిదర్శనం. కాగా.. కశ్మీర్ విషయంలో భారత్ తన వైఖరిని బలంగా వినిపిస్తోంది. ఎప్పటికీ కశ్మీర్ భారత భూభాగమేనని తేల్చిచెప్పింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ లేకుండా జమ్మూకశ్మీర్ అసంపూర్ణమని గతంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. పాకిస్థాన్‌కు పీవోకే విదేశీ భూభాగం అవుతుందే తప్ప మరొకటి కాదని అన్నారు.

## మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి బలపడింది

-మొదటిపేజీ తరువాయి

మున్సిపల్ ఎన్నికల్లో భాజపా బలపడింది.. ఎక్కువ సీట్లు, ఓట్లు సాధించామని పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. గణనీయంగా ఓట్లు సాధించామని, పలుచోట్ల సీట్లు గెలిచామని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు మీడియాతో మాట్లాడారు. ఇప్పటి వరకు వెలువడిన ఫలితాల్లో 250 వార్డుల్లో గెలిచాం. సింగిల్ లార్జెస్ట్ పార్టీగా 6 మున్సిపాలిటీల్లో భాజపా నిలిచింది. కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లు కైవసం చేసుకో బోతున్నాం. నారాయణపేట, ఆదిలాబాద్, రాయికల్‌లో మా పార్టీ అభ్యర్థులే ఛైర్మన్లు అవుతారు. ఎక్స్ అఫిషియో, స్వతంత్రుల మద్దతుతో ఛైర్మన్ పదవులు దక్కించుకుంటాం అని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు భాజపా ఆశించిన మేరకే ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో ఫలితాలు ఆశాజనకంగా రాలేదు. మొత్తం వార్డులు, డివిజన్లు కలిపి 350 సీట్లు గెలుస్తున్నాం. త్రిముఖ పోరులో భాజపాకు కొంత నష్టం వాటిల్లింది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో ఒక డివిజన్, అశ్వారావుపేటలో ఒక వార్డు గెలిచాం. కాంగ్రెస్‌కు అనుకున్న ఫలితాలు రాలేదు.. అనేక చోట్ల హంగ్ వచ్చింది. తెలంగాణ ప్రజలు మంచి తీర్పు ఇచ్చారు. భాజపాను ఓడించడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కలిసి పని చేశాయి. అందుకే బీఆర్ఎస్ ఇన్ని సీట్లు గెలవగలిగింది. హంగ్ వచ్చిన చోట భాజపా ఎవ్వరికీ మద్దతు ఇవ్వదు. హైదరాబాద్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పట్టణ ప్రాంతాల్లో భాజపా బలంగా ఉంది. తెలంగాణ ప్రజలు భాజపాను విశ్వసిస్తున్నారు. కచ్చితంగా అధికారంలోకి వస్తాం. మేం ఎవ్వరికీ మద్దతు ఇవ్వం. కానీ మాకు ఎవరైనా మద్దతు ఇస్తామంటే తీసుకుంటాం అని రామచందర్‌రావు తెలిపారు. భవిష్యత్ ఎన్నికల్లో మరింతగా ఉత్సాహంతో పనిచేస్తామని అన్నారు.

# హంగ్ మున్సిపాలిటీల్లో హార్స్ ట్రేడింగ్

-మొదటిపేజీ తరువాయి

శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు మొత్తం 16 మున్సిపాలిటీల్లో హంగ్ ఏర్పడింది. ప్రజలు హంగ్ తీర్పు ఇచ్చిన మున్సిపాలిటీల్లో పరకాల, అలంపూర్, నర్సాపూర్, జిన్నారం, కేసముద్రం, ఇస్నాపూర్, ఆసిఫాబాద్, జమ్మికుంట, జనగామ, కామారెడ్డి, అమరచింత, కోహీర్, దేవరకద్ర, ఆసిఫాబాద్, వేములవాడ, రాయికల్, జహీరాబాద్, మహబూబాబాద్, ఆలియాబాద్, బోధన్, గద్వాల, బెల్లంపల్లి, క్యాతనపల్లి మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇప్పటివరకు వెల్లడైన ఫలితాల ప్రకారం.. బీఆర్ఎస్ పార్టీ తన ఖాతాలో 24 మున్సిపాలిటీలు వేసుకుంది. సంగారెడ్డి జిల్లాలోని గడ్డపోతారం, ఇంద్రేశం, గుమ్మడిదల.. జోగులాంబ గద్వాల జిల్లాలోని అయిజ, మహబూబాద్ జిల్లాలోని తొర్రూరు, రంగారెడ్డి జిల్లాలోని ఇబ్రహీంపట్నం, సూర్యాపేట జిల్లాలోని తిరుమలగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీలు ఉన్నాయి. ఇక అధికార కాంగ్రెస్ పార్టీ నేరేడు చర్ల, హుజూర్‌నగర్, హాలియా, కోదాడ, నందికొండ, చండూరు, భూత్పూర్, ధర్మపురి, భీంగల్, బిచ్కుంద, బాన్సువాడ, ఎల్లారెడ్డి, చొప్పదండి, సుల్తానాబాద్, మంథని, హుస్నాబాద్, మరిపెడ, డోర్నకల్, నారాయణఖేడ్, అశ్వారావుపేట, స్టేషన్ ఘన్‌పూర్, ఆందోలు-జోగిపేట, సదాశివపేట, హుజూరాబాద్, కొల్లాపూర్, మద్దూరు, పెబ్బేరు, స్టేషన్‌ఘన్‌పూర్, మధిర మున్సిపాలిటీల్లో గెలిచింది.కాగా అనూహ్య రీతిలో వడ్డేపల్లి మున్సిపాలిటీని ఫార్వర్డ్ బ్లాక్ గెలుచుకుంది. ఇక ఇతర పార్టీలు ఏ మున్సిపాలిటీలోనూ అధికారానికి దరిదాపుల్లో లేవు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఎల్లంపేట మున్సిపాలిటీని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. మున్సిపల్ పరిధిలోని 24 వార్డులకు గాను బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 8, బీజేపీ 4 స్థానాలను దక్కించుకుంది. బీఆర్ఎస్ కు చెందిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలు విస్తృత ప్రచారం నిర్వహించి బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపునకు అవిరాళంగా కృషి చేశారు.

# మున్సిపల్ ఫలితాల్లో కవిత సంచలనం

-మొదటిపేజీ తరువాయి

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని వడ్డేపల్లి మున్సిపాలిటీని కవిత పార్టీ అయిన తెలంగాణ జాగృతి పార్టీ కైవసం చేసుకుంది. తెలంగాణ జాగృతి పార్టీ అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింబల్ పై పోటీ చేసిన విషయం తెలిసిందే. జాగృతి పార్టీ నేత వాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింబల్‌తో పోటీ చేసి విజయం సాధించారు. మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులు ఉండగా.. కవిత జాగృతి పార్టీ అభ్యర్థులు ఎనిమిది స్థానాల్లో, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు చెరో వార్డులో విజయం సాధించారు. జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలోని వడ్డేపల్లి మున్సిపాలిటీలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ ఘన విజయం సాధించింది. ఏఐఎఫ్‌బీ తరఫున పోటీ చేసిన కీలక అభ్యర్థి శ్రీను గత నెల రోజుల కింద మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధినేత్రి కవిత వెంట ఉన్నారు. ఆమెతో కలిసి పని చేశారు. అయితే.. వడ్డేపల్లి మున్సిపాలిటీలో మొత్తం 10 వార్డులకు గానూ.. ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ 8 గెలుచుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ కు ఒక్కో సీటు లభించింది. బీజేపీ, జనసేనకు మాత్రం ఒక్క సీటు కూడా రాలేదు. ముందుగానే కవిత తమ పార్టీకి చెందిన అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ తరుపున పోటీ చేస్తారని కవిత ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీలో విభేధాల అనంతరం పార్టీ కవితను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆమె ఒంటరిగా మిగిలిపోయింది. ఈ విభేధాల అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో ఏకంగా ఒక మున్సిపాలిటీని కైవసం చేసుకోవడం ఆసక్తిగా మారింది.

# నల్గొండ అంటే కాంగ్రెస్ అని మరోసారి రుజువు చేశారు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్‌కు అఖండ మెజారిటీని కట్టబెట్టిన నల్గొండ ప్రజలకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా, నల్గొండ పట్టణాన్ని హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనకు ఈ గెలుపు నిదర్శనమని అన్నారు. నల్గొండలో మొత్తం 48 వార్డులకు గాను కాంగ్రెస్ కు 27, బీఆర్ఎస్ కు 9, బీజేపీకి 4, ఇతరులకు 8 స్థానాలు దక్కాయి. ఈ విజయం ద్వారా "నల్గొండ అంటే కాంగ్రెస్... కాంగ్రెస్ అంటే నల్గొండ" అని ప్రజలు మరోసారి రుజువు చేశారని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా గెలిచిన కాంగ్రెస్ అభ్యర్థులందరికీ ఆయన అభినందనలు తెలిపారు. గెలుపొందిన కార్పొరేటర్లు ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. అదే సమయంలో, ఓటమి పాలైన అభ్యర్థులు నిరుత్సాహపడకుండా, తమ డివిజన్లలోని సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ఎజెండా అని స్పష్టం చేశారు. నల్గొండ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇకపై వారానికి రెండు రోజులు తాను నల్గొండలోనే అందుబాటులో ఉండి, ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అంతేకాకుండా, ప్రతి డివిజన్‌లో ప్రజా దర్బార్ నిర్వహించి, క్షేత్రస్థాయిలో సమస్యలను తెలుసుకుని తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని భరోసా ఇచ్చారు. నల్గొండలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ప్రతి కార్యకర్తకు, ఓటు వేసిన ప్రజలకు ఆయన మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

# హైదరాబాద్‌లో అక్రమ సరోగసీ రాకెట్ లేడీ డాక్టర్ ను అరెస్ట్ చేసిన ఈడీ

-మొదటిపేజీ తరువాయి

అనంతరం ఆమెను కోర్టులో హాజరుపరచగా, ఫిబ్రవరి 26 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. యూనివర్సల్ సృష్టి ఫెర్టిలిటీ అండ్ రీసెర్చ్ సెంటర్ పేరుతో నమ్రత ఈ అక్రమ దందా నడిపినట్లు ఈడీ దర్యాప్తులో తేలింది. సంతానం లేని దంపతుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసి, వారికి సరోగసీ ద్వారా బిడ్డను అందిస్తామని నమ్మించేవారు. అయితే, పేదరికంతో బిడ్డలను పెంచుకోలేని గర్భిణులను ఏజెంట్ల ద్వారా గుర్తించి, పుట్టిన వెంటనే శిశువులను కొనుగోలు చేసేవారని ఈడీ ఆరోపించింది. ఆడశిశువుకు రూ. 3.5 లక్షలు, మగశిశువుకు రూ. 4.5 లక్షలు చెల్లించి, వారిని సంతానం లేని దంపతులకు అమ్మేవారని దర్యాప్తులో వెల్లడైంది. ఈ రాకెట్ పై గతంలోనే హైదరాబాద్ గోపాలపురం పోలీస్ స్టేషన్‌లో చీటింగ్, చైల్డ్ ట్రాఫికింగ్ వంటి అభియోగాలపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. ఆ కేసుల్లో 2025 నవంబర్‌లో బెయిల్‌పై విడుదలైన ఆమె, మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టిన ఈడీ విచారణకు సహకరించకపోవడంతో తాజాగా పీఎంఎల్ఏ చట్టం కింద అరెస్ట్ చేశారు. సికింద్రాబాద్‌లోని ఆసుపత్రి లైసెన్సు రద్దు కాగా, విశాఖపట్నం కేంద్రంగా ఈ దందాను కొనసాగించినట్లు ఈడీ గుర్తించింది. దంపతులనే అసలు తల్లిదండ్రులుగా చూపిస్తూ నకిలీ జనన ధృవపత్రాలు సృష్టించినట్లు కూడా ఈడీ తెలిపింది. ఈ రాకెట్‌లో ఏజెంట్లు, సబ్-ఏజెంట్ల నెట్‌వర్క్ కీలకంగా వ్యవహరించిందని, దర్యాప్తు కొనసాగుతోందని అధికారులు వివరించారు.

# అధికార ఆగడాలను ఎదుర్కొని బలం చాటాం

-మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికలు సహజంగా అధికార పార్టీకి అనుకూలంగా ఉంటాయి. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లోనూ కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెప్పారు. బీఆర్ఎస్‌పై ఏదేదో మాట్లాడిన వారి నోళ్లు మూత పడేలా మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చారు. రేవంత్‌రెడ్డికి అంత నమ్మకం ఉంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఉప ఎన్నికలకు వెళ్లాలి. ప్రధాన ప్రతిపక్షంగా మేము సఫలమయ్యాం, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతున్నాం. అందుకే ప్రజల నుంచి మాకు మద్దతు లభిస్తోంది. ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉందో ఈ ఎన్నికల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. అధికార పార్టీ 80-90శాతం గెలిస్తేనే గెలుపు అవుతుంది. స్థానిక ఎన్నికలు కాబట్టే స్థానికంగానే ప్రచారం చేశాం. పనితీరు బాగా ఉంటే ప్రజలు ఆదరిస్తారని కేటీఆర్ అన్నారు. శుక్రవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. అధికారులలు, అధికార యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ గెలిచిందే తప్ప నిజమైన విజయం కాదన్నారు. డబ్బు, మద్యం విచ్చలవిడిగా పంచిందని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. మా విజయంతో కాంగ్రెస్ నాయకుల నోళ్లు మూతపడ్డాయన్నారు. 2,581 మున్సిపల్ వార్డులలో ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ 750 వార్డులు గెలిచింది. ఈ ఎన్నికల్లో కూడా 30 శాతానికి పైగా సీట్లు బీఆర్ఎస్ పార్టీకి వచ్చాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం 40 శాతానికి పైగా ఓటు బ్యాంకు సాధించామని గుర్తు చేశారు. కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఎదుర్కొంటామన్నారు. బీజేపీని నిలువరించేందుకు సింగరేణి ప్రాంతంలో సీపీఐతో కలిసి పోరాడామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ సింగరేణి గొంతు కోస్తున్నాయని మండిపడ్డారు. సింగరేణిలో జరిగిన అవినీతిని ఆధారాలతో బయటపెడితే బీజేపీ సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు కాపాడుతుందో తెలియడం లేదన్నారు.సింగరేణిలో జరుగుతున్న అరాచాకాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. సింగరేణిని కాపాడుకునేందుకు బీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల ఫలితాలు ఎలా ఉంటాయో వేచి చూడాలన్నారు. రేవంత్ రెడ్డికి గుణపాఠం చెప్పే రోజులు త్వరలోనే వస్తాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో సైనికుల్లా పోరాటం చేసిన బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు, సోషల్ మీడియాలో అండగా నిలబడ్డ తమ్ముళ్లకు, చెలలెలకు, ఓటేసిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్‌లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ తెలిపారు. దాదాపు 700-800 వార్డుల్లో గెలుస్తామని భావించాం. 15 మున్సిపాలిటీల్లో మేం స్పష్టంగా గెలిచాం. మరో 37 మున్సిపాలిటీల్లో మాకు మంచి ఫలితాలు వచ్చి.. హంగ్ పరిస్థితి ఉంది. మా కార్యకర్తలు వీరోచితంగా పోడారు.నాలుగు సార్లు రీకౌంటింగ్ నిర్వహించారు. వర్ధన్నపేటలో పలుమార్లు రీకౌంటింగ్ చేయడంతో అక్కడ మా కార్యకర్తలు ధర్నా చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు 2020లో మున్సిపల్ ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ 122, కాంగ్రెస్ 4, భాజపా, 2, ఎంఐఎం 2 చోట్ల గెలిచాయి. ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30శాతానికిపైగా వార్డులు గెలిచింది. మొత్తం మీద మంచి ఫలితాలు వచ్చినట్టు భావిస్తున్నాం. కొన్ని చోట్ల కాంగ్రెస్ పార్టీ అధికారులను అడ్డంపెట్టుకుని విజయం సాధించింది.. డబ్బు, మద్యం పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడింది. అధికార పార్టీ ఎన్ని అక్రమలు చేసినా.. ధైర్యంగా బీఆర్ఎస్‌కు ఓటు వేసిన ప్రజలకు ధన్యవాదాలు. సింగరేణి బొగ్గు కుంభకోణం బయటపెట్టిన తర్వాత కేతన్‌పల్లి మున్సిపాలిటీలో సీపీఐ కూడా మాతో కలిసి వచ్చింది. దీంతో అక్కడ విజయం సాధించాం. హంగ్ ఏర్పడిన చోట.. ఛైర్మన్ పీఠాలు కైవసానికి కాంగ్రెస్ అప్పుడే బేరసారాలు, కొనుగోళ్లు మొదలు పెట్టింది. కాంగ్రెస్, భాజపా రెండూ కుమ్మక్కయ్యాయి. కలిసొచ్చే తటస్థులను కలుపుకొని పోయేందుకు సిద్ధంగా ఉన్నాం అన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం : ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్



**తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13:**

ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడమే తన ప్రధాన లక్ష్యమని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్.ఎల్.పి. విప్ కె.పీ. వివేకానంద్ స్పష్టం చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో నిత్యం తన నివాసంలో నిర్వహిస్తున్న ప్రజా దర్బార్ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద్ ప్రజల నుంచి వచ్చిన వివిధ సమస్యలు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజలు నీటి సరఫరా, రహదారులు, పారిశుధ్యం, విద్యుత్, పింఛన్లు తదితర అంశాల పై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రజలు తమ కుటుంబ, సామాజిక, ధార్మిక వివిధ శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఎమ్మెల్యేకి అందజేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, సంక్షేమ సంఘాల సభ్యులు, అభిమానులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ పీఠం కాంగ్రెస్ సొంతం




**చందూరు, తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13**

పురపాలక సంఘ కార్యాలయము చండూర్ మున్సిపల్ ఎన్నికలలో చండూరు మున్సిపాలిటీ చైర్మన్ పీఠం కాంగ్రెస్ సొంతం చేసుకుంది చండురు మున్సిపాలిటీ చైర్మన్ ,.నల్గొండ జిల్లా.చండూర్ మున్సిపాలిటీ రిజల్ట్స్ :కాంగ్రెస్ : 06, బిఆర్ఎస్:03, సిపిఐ:01, 1వ వార్డు: బీఆర్ఎస్: తేలు కుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ (109 ఓట్ల మెజార్టీ) 2వ వార్డు : కాంగ్రెస్ : బుషిపాక వాసు (51 ఓట్ల మెజార్టీ) 3వ వార్డు : బీఆర్ఎస్ సామ సుజాత యాదవ రెడ్డి(116 ఓట్ల మెజార్టీ ) 4వ వార్డు : సిపిఐ జెల్లా ధనమ్మ (136 ఓట్ల మెజార్టీ) 5వ వార్డు : బీఆర్ఎస్ ( కొండ్రెడ్డి మధు(358 ఓట్ల మెజార్టీ) 6వ వార్డు: కాంగ్రెస్ కోడి శ్రీనివాసులు(471 ఓట్ల మెజార్టీ) 7వ వార్డు : కాంగ్రెస్ కోడి సుష్మ వెంకన్న (307 ఓట్ల మెజార్టీ) 8వ వార్డు : కాంగ్రెస్ భూతరాజు దశరథ(180 ఓట్ల మెజార్టీ) 9వ వార్డు : కాంగ్రెస్ కలిమి కొండ జనార్ధన్(240 ఓట్ల మెజార్టీ ) 10వ వార్డు : కాంగ్రెస్ కటకం రమేష్(25 ఓట్ల మెజార్టీ) కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీఠం సొంతం చేసుకుంది.

## సంగారెడ్డిలో టిఆర్ఎస్ అభ్యర్థి నక్క నాగరాజ్ గౌడ్ 27వ వార్డు నుంచి అత్యధిక మెజార్టీతో గెలవడం జరిగినది



**సంగారెడ్డి ఫిబ్రవరి 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....**

సంగారెడ్డి జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా వివిధ పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు గెలుపొందడం జరిగినది అందులో టిఆర్ఎస్ అభ్యర్థి నక్క నాగరాజ్ గౌడ్ 27వ వార్డు నుంచి అత్యధిక మెజార్టీతో 400. మెజారిటీతోగెలిచి చత్త చాటుకున్నారు. కాంగ్రెస్ ఆయంలో ఉన్నటువంటి ఇప్పుడు బిఆర్ఎస్ లో గెలవడం అనేది చాలా విశిష్టం అంటే అన్ని నిధులు అన్ని చేసినామన్న ప్రజా ప్రభుత్వ పాలనను ఆపి ఆయన గెలవడం చాలా సంతోషకరమని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఆ యొక్క వార్డులో పండుగ వాతావరణం లో నాగరాజ్ గౌడ్ నాకు చేస్తున్నటువంటి మేలును మేము గౌరవిస్తామని ప్రజలందరూ కోరుకుంటున్నారు. ప్రస్తుత ఆయంలో నాకు ఉన్నటువంటి పరిధిలో నేను మీకు అందరికీ సాయం చేసే విధంగా ఉంటానని ఆయన వాగ్దానం చేశారు. మొదలు చేసిన వాగ్దానం ఒకటే ఇప్పుడు చేసిన వాగ్దానం ఒకటే అని తిరిగి రాయకుండా ఒకటే ఉంటుందని ఆయన తెలియజేశారు. ఇలాంటి అప్పుడు గల్లీ లీటర్లు పక్కన ఉన్న పెద్దలు అందరు కలిసి ఆయనకు ఆప్యాయత తెలిపి ఘన సంస్కారాలు చేశారు. ఇలాంటి అప్పుడు ప్రజల్లో నమ్మకం ఉన్న వ్యక్తి గెలవడం మంచిదేనని అలాంటప్పుడు. ప్రజల్లో ఉన్నటువంటి మేధాశక్తిని పైకి తీసుకొచ్చి నేను నా యొక్క వాడును అభివృద్ధి చేస్తానని ముందుకు వచ్చినటువంటి నక్క నాగరాజు గౌడ్ ను గెలిపించడం సూచనయం. ఇలాగే కొనసాగితే సంగారెడ్డిలో జరుగుతున్నటువంటి దౌర్జన్యాలు మీరు చూస్తూ ఉంటారు కానీ యూట్యూబ్లో సోషల్ మీడియాలో అన్ని వచ్చినై కానీ దౌర్జన్యాలకు దిగడం మాతోటి కాదు ఎందుకంటే దౌర్జన్యాలు చేసి గెలిచినవారు ఎప్పటికీ ముందుకు రారని ఆయన. ఇట్లాంటప్పుడు ప్రతి ప్రజల్లోనూ ఉత్సవం వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిప్పికొట్టే విధంగా వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎల్లారెడ్డి మున్సిపాలిటీలో హస్తం హవా 10 వార్డుల గెలుపు



**కామారెడ్డి, ఫిబ్రవరి 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 12 వార్డులకు గాను ఏకంగా 10 వార్డులను కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. దిశ,తాడ్వాయి (ఎల్లారెడ్డి): ఎల్లారెడ్డి మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది. మొత్తం 12 వార్డులకు గాను ఏకంగా 10 వార్డులను కైవసం చేసుకుని ఏకపక్ష విజయాన్ని నమోదు చేసింది. మిగిలిన రెండు స్థానాల్లో ఒకటి బీఆర్ఎస్, మరొకటి స్వతంత్ర అభ్యర్థి వశమయ్యాయి. వార్డుల వారీగా విజేతల వివరాలు: వార్డు విజేత పేరు పార్టీ మెజారిటీ 1 గాయత్రి తుమ్మల కాంగ్రెస్ 440, 2 మంచిర్యాల మహేశ్వరి కాంగ్రెస్ 106, 3 కౌసర్ ఉన్నిసా కాంగ్రెస్ 518, 4 దుంపల మంజుల కాంగ్రెస్ 184, 5 అట్కారి చంద్రయ్య కాంగ్రెస్ 28, 6 సయ్యద్ గఫర్ కాంగ్రెస్ 173, 7 భాగ్యవతి మాత్తమల కాంగ్రెస్ 667, 8 సిద్ది శ్రీధర్ స్వతంత్ర 354, 9 గాజే తిరుపతి కాంగ్రెస్ 451, 10 పద్మ శ్రీకాంత్ కాంగ్రెస్ 418, 11 లక్ష్మీ రామగల్ల బీఆర్ఎస్ 193, 12 ఎరుకల దశరథం కాంగ్రెస్ 198 రికార్డు మెజారిటీ. 7వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి భాగ్యవతి మాత్తమల అత్యధికంగా 667 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి రికార్డు సృష్టించారు. గట్టి పోటీ 5వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అట్కారి చంద్రయ్య కేవలం 28 ఓట్ల స్వల్ప మెజారిటీతో బయటపడ్డారు. బీఆర్ఎస్ పరిస్థితి 11వ వార్డులో లక్ష్మీ రామగల్ల గెలుపుతో బీఆర్ఎస్ తన ఖాతాను తెరిచింది. 8వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి సిద్ది శ్రీధర్ భారీ మెజారిటీతో గెలుపొందడం గమనార్హం.

# నర్సాపూర్ డబ్ల్యూలో గ్రామ సభ

**లక్ష్మణ్ చందా మండల్ తెలంగాణ దినపత్రిక ఫిబ్రవరి 13**

నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండలం లోని నర్సాపూర్ డబ్ల్యూ గ్రామపంచాయతీ ఆఫీసులో గ్రామ సర్పంచ్ రేణి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఇందులో వార్డ్ నంబర్స్ గ్రామ ప్రజలు గ్రామ యువకులు గ్రామ సభకు రావడం గ్రామంలో ఉన్న సమస్యల గురించి గ్రామ సర్పంచ్ గారికి వారి వారి వార్డులో ఉన్న సమస్యలను వార్డు సభ్యులు తెలిపారు వారితో పాటుగా గ్రామ ప్రజలు వారి సమస్యలను కూడా గ్రామ సర్పంచ్ గారికి వివరించడం జరిగింది వీరు అందరూ చెప్పిన సమస్యలను విన్న గ్రామ సర్పంచ్ ప్రతి ఒక సమస్యను సాధ్యమైనంత మేరకు తొందరగా పూర్తి చేస్తానని వారి అందరికీ తెలుపడం జరిగింది అదేవిధంగా గ్రామసభ ముగించిన అనంతరం గ్రామంలో ఉన్న సమస్య మిషన్ భగీరథ వాటర్ వృధా చేస్తున్నారని వాటిని వృధా చేయకుండా ఇతరులకు వాటర్ వచ్చేలాగా ప్రతి ఇంటి ముందు ఉన్న నల్ల కలెక్షన్ కు గేట్ వాల్లను బిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ సాయి ప్రసాద్ ఉప సర్పంచ్ రోజా నరేష్ గ్రామ కరోబార్ పుట్టి నర్సయ గ్రామ వార్డు సభ్యులు డోక్రా మహిళా సిఏలు అంగన్వాడి టీచర్స్ ఆశ వర్కర్స్ గ్రామస్తులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు



## చండూరు మున్సిపల్ ఎన్నికల్లో డా. కోడి శ్రీనివాసులు ఘన విజయం.



**- 436 ఓట్ల భారీ మెజారిటీ**

**తెలంగాణ పత్రిక 13 ఫిబ్రవరి**

చండూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందబి మోగిస్తుంది. ఆరో వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి డాక్టర్ శ్రీనివాసులు, సమీప బీజేపీ అభ్యర్థి కోమటి సత్యనారాయణ పై 436 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు.

## జహీరాబాద్‌లో హంగ్ పరిస్థితి మున్సిపల్ పీఠం ఎవరిది




**తెలంగాణ పత్రిక జహీరాబాద్ ప్రతినిధి ఫిబ్రవరి 13,**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీలో మొత్తం 37 వార్డులు ఉండగా,హోరా హోరిగా కౌంటింగ్ కొనసాగగా అధికారం లో వున్నా కాంగ్రెస్ తన పాత్ర అంత మాత్రమే చూపడం కాంగ్రెస్ నాయకులలో, కార్యకర్తలలో నామమాత్ర ఉల్లాసం కనిపిస్తుంది.ప్రతిపక్షం అయిన బిఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చిందని అన్నారు.అది అలా ఉండగా బిజెపికి కొన్ని వార్డులు గెలిచాయి. జహీరాబాద్ లోని మొత్తం 37వార్డులు ఉండగా అందులో కాంగ్రెస్ 14 వార్డులు గెలుపొందగా,బిఆర్ఎస్ 15వార్డులు గెలవగా, బిజెపి 03వార్డులు,ఎంఐఎం 02,స్వాతంత్ర అభ్యర్థులు 03వార్డులు గెలిచారు. ఇప్పుడు జహీరాబాద్ పీఠంలో బిజెపి కీలకం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇప్పుడు మున్సిపల్ ఛైర్మెన్ పీఠం ఎవరి సొంతమో అని అన్ని పార్టీలు ఉత్కంఠంగా ఎదురు చూస్తున్నాయి.

## చండూర్ బిఆర్ఎస్ పార్టీ 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేఖర్ విజయం



**చండూర్ తెలంగాణ పత్రిక 13 ఫిబ్రవరి**

చండూరు మున్సిపల్ ఎన్నికలలో 1వ వార్డ్ బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేకర్ ఘన విజయం సాధించారు. 1వ వార్డ్ నుండి విస్తృత ప్రచారం నిర్వహించిన ఆమె మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి తేలుకుంట్ల రాజకుమారి చంద్రశేకర్ కు ఘన విజయం అందించిన వార్డ్ ప్రజకు కృతజ్ఞతలు తెలిపారు.

## తుమ్మల నాగేశ్వరరావును కలిసిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య



**అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 13, తెలంగాణ పత్రిక.**

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శుక్రవారం దమ్మపేట మండలం గండుగులపల్లిలోని మంత్రి నివాసానికి చేరుకున్న నరసయ్య, మంత్రి తుమ్మలతో ఆత్మీయంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయ పరిస్థితులతో పాటు పలు ప్రజా సమస్యలపై ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. సాధారణ జీవనశైలి, నిరాడంబరతకు పేరుగాంచిన గుమ్మడి నరసయ్య మంత్రి నివాసానికి రావడం స్థానిక రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈ భేటీలో ఫోట్రు రంగారావు, పైడి వెంకటేశ్వరరావు, కె.వి. సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం అడవుల్లో పులి అడుగుజాడలు గుర్తింపు.

పినపాక నియోజకవర్గ ప్రతినిధి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 13.



పినపాక మండలం, టి.కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని భీమవరం అడవి ప్రాంతంలో పులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు లభించాయి. గ్రామానికి సమీపంలోని కణితి ప్రసాద్ పొలం వద్ద పులి అడుగుజాడలను అటవీ అధికారులు గుర్తించారు. అడవికి ఆనుకుని ఉన్న వ్యవసాయ భూముల వద్ద ఈ అడుగుజాడలు కనిపించడంతో గ్రామస్థుల్లో ఆందోళన నెలకొంది. సమాచారం అందుకున్న అటవీశాఖ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పులి కదలికలపై నిఘా ఉంచినట్లు అధికారులు తెలిపారు. గ్రామ ప్రజలు రాత్రి వేళల్లో అడవి ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని, పశువులను సురక్షిత ప్రదేశాల్లో ఉంచాలని సూచించారు. అవసరమైతే ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపడతామని అటవీ అధికారులు పేర్కొన్నారు.స్థానికులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఆనవాళ్లు గమనించినా వెంటనే అటవీశాఖకు సమాచారం ఇవ్వాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## 'డ్రై డే - ఫ్రైడే' పై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం.



పినపాక నియోజకవర్గ ప్రతినిధి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 13.

పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వేదాంతపురం గ్రామంలో 'డ్రై డే ఫ్రైడే' కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను నివారించేందుకు ప్రజల్లో చైతన్యం కల్పించారు. పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వేణు ఆదేశాల మేరకు హెచ్ఈఓ హనుమంతు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. గ్రామంలోని ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండే ప్రదేశాలను పరిశీలించి, ప్రతి శుక్రవారం ఇంటి పరిసరాలను శుభ్రపరచాలని సూచించారు.కూలింగ్ బాక్సులు, పాత టైర్లు, గ్లాసులు, ట్యాంకులు వంటి చోట్ల నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు వివరించారు. దోమల పెరుగుదలను అరికట్టేందుకు ప్రతి కుటుంబం 'డ్రై డే' పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పార్వతి, ఆశ వర్కర్ సంధ్యతో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు గడ్డపారలు, తట్టల పంపిణీ.




పినపాక నియోజకవర్గ ప్రతినిధి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 13.

పినపాక మండలం, ఉప్పాక గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకం కూలీలకు అవసరమైన గడ్డపారలు, తట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కూలీలకు పనిముట్లు అందజేశారు.ఈ సందర్భంగా ఉప్పాక సర్పంచ్ మట్ట బాబురావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ కూలీలకు నిరంతర ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని, కూలీలు పనిలో నాణ్యతతో పాటు సమయపాలన పాటించాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో ఉపాధి హామీ పనులు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఉప సర్పంచ్ కోడం రామ్మోహన్ రావు మాట్లాడుతూ కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏ సురేష్, కార్యదర్శి అరుణశ్రీ, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన నిర్మల్ జిల్లా మూడు మున్సిపాలిటీ ఎన్నికల కౌంటింగ్

తెలంగాణ పత్రిక నిర్మల్ జిల్లా ఫిబ్రవరి 13



సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ నిర్మల్ జిల్లాలో మూడు నియోజకవర్గాల మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతం గా ముగిసిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. విజయం సాధించిన అభ్యర్థుల వివరాలను టి పోల్ లో పొందుపరచడం జరిగిందని తెలిపారు. కౌంటింగ్ కు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# స్వయం ఉపాధితోనే సమగ్ర అభివృద్ధి

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13:



ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా నిరుద్యోగ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద పిలుపునిచ్చారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం డివిజన్ ప్రాంతం దేవేందర్ నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన"తాజ్ బేకరి" షాపును ఎమ్మెల్యే కె.పి. వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వయం ఉపాధి ద్వారా వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజం మొత్తానికి ఆర్థిక బలం చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం మాత్రమే ఎదురుచూడకుండా యువత వ్యాపార, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇలాంటి వ్యాపారాలు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచడమే కాకుండా ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడతాయని పేర్కొన్నారు. అనంతరం బేకరి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వినియోగదారులకు సరసమైన ధరలతో నాణ్యమైన ఆహార పదార్థాలు అందిస్తూ వ్యాపారాన్ని మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కస్తూరి బాలరాజు, పాక్స్ చైర్మన్ పరుష శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ సాయి, మక్సూద్ భాయ్, చెట్ల వెంకటేష్, నాగేష్, సుంకరి చందు, తారా సింగ్, దాసరం లక్ష్మణ్, రాజు, జునైద్, శివ నాయక్, నవీన్, చందు గౌడ్, ఉపేందర్ రెడ్డి, సుంకరి శివ, లక్ష్మి, సంపంగి నరసింహతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## బీరంగూడ త్రివేణి పాఠశాలలో ఘనంగా 'రూట్స్ టు రోబోట్స్' సైన్స్ ఎక్స్‌పో

పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక



బీరంగూడలోని త్రివేణి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'రూట్స్ టు రోబోట్స్' సైన్స్ ఎక్స్‌పో ఘనంగా జరిగింది. సుమారు 250 వర్కింగ్ మోడల్స్‌తో విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ సందర్శకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ICRISAT సైంటిఫిక్ ఆఫీసర్ సంతోష్ కుమార్ రాజా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు గ్లోబల్ సైన్స్ అభివృద్ధిపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. భవిష్యత్తులో కీలక పాత్ర పోషించనున్న క్వాంటం సైన్స్, గ్రీన్ హైడ్రోజన్ వంటి పర్యావరణహిత సాంకేతికతల ప్రాధాన్యతను వివరించారు. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి భవాని మాట్లాడుతూ, విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు 250కు పైగా వర్కింగ్ మోడల్స్‌ను ప్రదర్శించినట్లు తెలిపారు. చిన్న వయస్సు నుంచే పరిశోధనా దృక్పథం అలవాటు చేయడమే పాఠశాల లక్ష్యమని చెప్పారు. ఈ ప్రదర్శనలో భారతీయ సంస్కృతి మరియు ఆధునిక విజ్ఞాన శాస్త్రాల అనుసంధానాన్ని విద్యార్థులు తమ నమూనాల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి. వీరేంద్ర చౌదరి, సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు, సి.ఆర్.ఓ సాయి నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలకు సందర్శకులు ప్రశంసలు అందించారు.

## 215 ఓట్ల మెజార్టీతో 19వ వార్డులో కాంగ్రెస్ ఘన విజయం

- సదాశివపేటలో గెలుపు పతాకం ఎగురవేసిన పట్లూరి రోజా నాగరాజు గౌడ్

సదాశివపేట, ఫిబ్రవరి 13, (తెలంగాణ పత్రిక)



సదాశివపేట పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్లూరి రోజా నాగరాజు గౌడ్ 215 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో ప్రత్యర్థులను స్పష్టమైన మెజార్టీతో మట్టికరిపిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా విజయం అనంతరం నాగరాజు గౌడ్ మాట్లాడుతూ, "నాపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్క వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. నా విజయం మీ ఆశల ఫలితం. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వార్డు సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల పై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజల సహకారంతో 19వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ గెలుపుతో 19వ వార్డులో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

## పటాన్‌చెరు అసెంబ్లీ పరిధిలో బీఆర్ఎస్ ఆధిక్యం

- ఐదు మున్సిపాలిటీల్లో స్పష్టమైన మెజారిటీ

పడంగ నియోజకవర్గ ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక



సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరు అసెంబ్లీ పరిధిలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీఆర్ఎస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించింది. పరిధిలో ఉన్న ఐదు మున్సిపాలిటీల్లో ఎక్కువ చోట్ల బీఆర్ఎస్ మెజారిటీ సాధించగా, కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పోటీ ఇచ్చింది. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో మొత్తం 26 వార్డుల్లో బీఆర్ఎస్ 12, కాంగ్రెస్ 10, ఇండిపెండెంట్లు 4 స్థానాలు గెలుచుకున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ స్వల్ప ఆధిక్యంతో ముందంజలో నిలిచింది. ఇంద్రేశం మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ 6, బీజేపీ 2, ఇండిపెండెంట్ 1 స్థానాలు దక్కించుకున్నాయి. ఇక్కడ కూడా బీఆర్ఎస్ మెజారిటీ సాధించింది. జిన్నారం మున్సిపాలిటీలో 20 వార్డుల్లో బీఆర్ఎస్ 8, కాంగ్రెస్ 6, బీజేపీ 4, ఇండిపెండెంట్లు 2 స్థానాలు గెలుచుకున్నారు. ఈ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ముందంజలో నిలిచినా, ఇతర పార్టీలకు కూడా గణనీయ ప్రాతినిధ్యం లభించింది. గుమ్మడిదల మున్సిపాలిటీలో 22 వార్డుల్లో బీఆర్ఎస్ 15 స్థానాలు గెలుచుకుని ఘన విజయం సాధించింది. కాంగ్రెస్ 4, బీజేపీ 2, ఇండిపెండెంట్ 1 స్థానాలు దక్కించుకున్నాయి. గడ్డపోతారం మున్సిపాలిటీలో 18 వార్డులకు గాను బీఆర్ఎస్ 14 స్థానాలు సాధించి స్పష్టమైన ఆధిక్యం చూపించింది. కాంగ్రెస్ 3, ఇండిపెండెంట్ 1 స్థానాన్ని గెలుచుకున్నారు. మొత్తం ఫలితాలను పరిశీలిస్తే పటాన్‌చెరు అసెంబ్లీ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలమైన స్థానం నిలబెట్టుకున్నట్లు స్పష్టమవుతోంది. కాంగ్రెస్ కొన్ని మున్సిపాలిటీల్లో పోటీ ఇచ్చినప్పటికీ, మొత్తం ఫలితాల్లో బీఆర్ఎస్ ఆధిక్యం కొనసాగింది.

## 2వ వార్డులో కాంగ్రెస్ ఘన విజయం

- సదాశివపేటలో గెలుపు పతాకం ఎగురవేసిన ఎరుకల నర్సింలు

సదాశివపేట, ఫిబ్రవరి 13, (తెలంగాణ పత్రిక)

సదాశివపేట పట్టణ మున్సిపల్ ఎన్నికల్లో 2 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నర్సింలు 50 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించారు. ఉత్కంఠభరితం గా సాగిన పోటీలో ప్రత్యర్థులను స్పష్టమైన మెజార్టీతో మట్టికరిపిస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు. ఈ సందర్భంగా విజయం అనంతరం నర్సింలు మాట్లాడుతూ, "నాపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఒక్క వార్డు ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు. నా విజయం మీ ఆశల ఫలితం. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, వార్డు సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు అంకితభావంతో పనిచేస్తాను" అని హామీ ఇచ్చారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజల సహకారంతో 2వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ గెలుపుతో 2వ వార్డులో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం వెల్లివిరిసింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని మిఠాయిలు పంచుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.



# గడ్డపోతారం మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జయకేతనం

ఐతెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 13:

సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని గడ్డపోతారం మున్సిపాలిటీలో భారత రాష్ట్ర సమితి ఘన విజయం సాధించింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు నివాసంలో సమావేశం నిర్వహించి, పార్టీ భవిష్యత్ కార్యాచరణ పై దిశానిర్దేశం చేశారు.ఎగడ్డపోతారం మున్సిపాలిటీలో మొత్తం 18 వార్డులు ఉండగా, 14 వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయం సాధించారు. ఈ నేపథ్యంలో, ఇండిపెండెంట్‌గా 18వ వార్డ్ నుంచి గెలుపొందిన పోతారం సతీష్ ముదిరాజ్ ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దీంతో గడ్డపోతారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల సంఖ్య 15కు చేరింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు గెలిచిన కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. పార్టీ క్రమశిక్షణతో పాటు సమిష్టి బాధ్యతతో మున్సిపాలిటీ



అభివృద్ధికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ కొలను బాలిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పులిగిల్ల ప్రకాష్ చారీ, రవీందర్, సురేందర్ గౌడ్, నీరుడి శ్రీనివాస్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన, అంగన్వాడి అభివృద్ధికి చేయూత

- సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువవుతున్న యువ నాయకుడు, కట్ల చంద్రశేఖర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఫిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక)

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని చందానగర్ డివిజన్లోని ఇందిరానగర్ లోగల సామాజిక సేవా కార్యక్రమం ఘనంగా జరిగింది.స్థానిక బస్తీ దవాఖానకు బ్లూ స్టార్ వాటర్ ప్యూరి ఫైను అంగన్వాడి పాఠశాలకు రైస్ కుక్కర్‌ను అందజేసి యువ నాయకుడు కాట్ల చంద్రశేఖర్ రెడ్డి తన సేవా స్ఫూర్తిని మరోసారి చాటుకున్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, పిల్లల పోషణ మరియు విద్యా సదుపాయాల మెరుగుదల లక్ష్యంగా ఈ సహాయం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఆరోగ్య సేవలకు మెరుగైన సదుపాయాలు

బస్తీ దవాఖానకు అందించిన వాటర్ ప్యూరిఫైయర్ ద్వారా రోగులు, సిబ్బంది స్వచ్ఛమైన తాగునీరు పొందే అవకాశం కలుగుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. చిన్న చిన్న అవసరాలు కూడా ప్రజల ఆరోగ్యంపై పెద్ద ప్రభావం చూపుతాయని, ఈ సహాయం ద్వారా రోజువారీ సేవలు మరింత సౌకర్యవంతంగా మారతాయని వారు పేర్కొన్నారు.

## పిల్లల పోషణకు ప్రత్యేక ప్రాధాన్యం

స్థానిక అంగన్వాడి కేంద్రానికి అందించిన రైస్ కుక్కర్ ద్వారా చిన్నారులకు సమయానికి, పరిశుభ్రమైన ఆహారం అందించేందుకు సహాయపడుతుందని అంగన్వాడి సిబ్బంది తెలిపారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదల కోసం పోషకాహారం ఎంతో ముఖ్యమని, ఈ సహాయం వారికి ఎంతో ఉపయుక్తమని వారు వెల్లడించారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం

ఈ సందర్భంగా మాట్లాడిన కాట్ల చంద్రశేఖర్ రెడ్డి, ప్రజల సమస్యలు తెలుసుకుని వాటికి తక్షణ పరిష్కారం చూపడం తమ బాధ్యత అని చెప్పారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని, ముఖ్యంగా ఆరోగ్యం, విద్య, పోషణ రంగాల్లో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని



తెలిపారు.

తామా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమాన్ని ముఖ్య లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తుందని, అదే మార్గంలో తాను ముందుకు సాగుతున్నానని అన్నారు.

## స్థానికుల అభినందనలు

ఈ కార్యక్రమంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి స్పందించడం నాయకత్వానికి నిదర్శనమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింతగా కొనసాగాలని వారు కోరారు. బస్తీ దవాఖాన, అంగన్వాడి వంటి ప్రాథమిక సేవా కేంద్రాల అభివృద్ధి కోసం ముందుకు వచ్చి సహాయం అందించడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## సేవా కార్యక్రమాలు కొనసాగుతాయి

ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే కార్యక్రమాలు కొనసాగుతాయని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు నిర్వాహకులు కట్ల చంద్రశేఖర్ రెడ్డి, తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం నాయకత్వం ప్రజలతో కలిసిపని చేస్తేనే మార్పు సాధ్యమని ఈ కార్యక్రమం మరోసారి స్పష్టం చేసింది అని అన్నారు..

# చిదానంద రూపం శివోహం శివోహం

- అజ్ఞానాన్ని దహించే మహాశివ తత్త్వం
- శివుడే సత్యం... శివుడే మార్గం
- సర్వం శివమయం
- మహాశివరాత్రి ప్రత్యేక కథనం...

ఫిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక)

సృష్టి, స్థితి, లయలకు మూలకారణమైన పరబ్రహ్మ స్వరూపుడు శివుడు."సర్వం శివమయం" అనే మహావాక్యానికి జీవంత సాక్ష్యం ఆయన. మహాశివరాత్రి అనేది కేవలం ఒక పండుగ కాదు, అది మానవ చైతన్యాన్ని మేల్కొలిపే మహత్తర ఆధ్యాత్మిక ఘడియ. కాల పరిమితులను దాటి ఆత్మను జాగృతం చేసే అరుదైన రాత్రి ఇది.

ఈ పవిత్ర రాత్రి అజ్ఞానమనే అంధకారం నుంచి జ్ఞానమనే వెలుగు వైపు మనిషిని నడిపిస్తుంది. బాహ్య ప్రపంచంలో మునిగిపోయిన మనస్సును అంతర్ముఖంగా మళ్లించి, "నేను ఎవరు?" అనే ప్రశ్నకు సమాధానం వెతకమని పిలుపునిస్తుంది. అందుకే వేల సంవత్సరాలుగా ఋషులు, యోగులు, సాధకులు మహాశివరాత్రిని అత్యంత ప్రాముఖ్యంగా భావించారు.

## పురాణాల వెలుగులో మహాశివరాత్రి మహిమ

సంవత్సరంలో పన్నెండు శివరాత్రులు ఉన్నప్పటికీ, మాఘ బహుళ చతుర్దశి నాడు వచ్చే శివరాత్రిని "మహాశివరాత్రి"గా విశేషంగా పూజిస్తారు. దీనికి గాఢమైన పురాణ నేపథ్యం ఉంది. బ్రహ్మవిష్ణువుల మధ్య అహంకార పోరు తలెత్తిన వేళ, ఆ గర్వాన్ని శమింపజేయడానికి శివుడు అనంతమైన అగ్ని స్తంభంగా ఆవిర్భవించాడు. అదే లింగోద్భవం. ఇది అహంకారానికి అంతం, శరణాగతికి ఆరంభమని లోకానికి బోధించింది. అలాగే ఇదే రోజున శివపార్వతుల కళ్యాణం జరిగినట్లు పురాణాలు చెబుతాయి. వైరాగ్యమూర్తి అయిన శివుడు లోక కల్యాణం కోసం గృహస్థ ధర్మాన్ని స్వీకరించిన శుభ ఘడియ ఇది. సముద్ర మథనంలో ఉద్భవించిన హాలాహల విషాన్ని మింగి లోకాన్ని కాపాడిన త్యాగ



పరాకాష్ఠ కూడా ఈ పర్వదిన మహిమను మరింత పెంచింది.

## శివతత్త్వ సారాంశం...

మహాశివరాత్రి అజ్ఞానాన్ని దహించి జ్ఞానాన్ని వికసింపజేసే ఆత్మ జాగరణ రాత్రి శివుడు దేవుడు మాత్రమే కాదు యోగి, గురువు, జీవన తత్త్వం "శివోహం" భావన ద్వారా ప్రతి మనిషిలో దైవత్వం ఉందని తెలియజేసే అద్వైత సిద్ధాంతం.

## శివుని రూపం జీవనానికి మౌన ఉపదేశం

శివుని రూపంలోని ప్రతి అంశం మనిషికి ఒక గొప్ప జీవన పాఠం. జటాజూటంలో ప్రవహించే గంగ, జ్ఞానం ఎంత శక్తివంతమైనదైనా నియంత్రణ లేకపోతే విధ్వంసానికి దారి తీస్తుందని సూచిస్తుంది. త్రినేత్రుడు అయిన శివుడు, మూడవ కన్ను ద్వారా అంతర్దృష్టిని సూచిస్తూ, కామక్రోధలోభాల వంటి అంతర్గత శత్రువులను దహించమని బోధిస్తాడు. నాగాభరణం కుండలినీ శక్తికి ప్రతీక. విషాన్ని సైతం అదుపులో పెట్టగల కరుణను శివుడు ప్రతిబింబిస్తాడు. పులి చర్మం అహంకారంపై సాధించిన విజయం. శివుని రూపం మొత్తం ఒక మౌన ఉపన్యాసంలా మన జీవనానికి మార్గదర్శనం చేస్తుంది.

## 'శివోహం' అద్వైత సత్యానికి మేలుకొలుపు

"చిదానంద రూపంఃం శివోహం శివోహం" అని ఆదిశంకరాచార్యులు నిర్వాణ షట్కంలో బోధించారు. నేను శరీరం కాదు, మనస్సు కాదు, అహంకారం కాదు నేను సచ్చిదానంద స్వరూపుడైన శివుడిని అన్న భావన, మానవుడిని పరిమితుల నుంచి అనంతత్వం వైపు నడిపిస్తుంది. శివారాధన అంటే బయట శివలింగాన్ని మాత్రమే కాదు, మనలోని ఆత్మ స్వరూపాన్ని గుర్తించడమే.

## ఉపవాసం జాగరణ అభిషేకం : ఆత్మ శుద్ధి మార్గం

మహాశివరాత్రి నాడు పాటించే ఉపవాసం శరీర శుద్ధితో పాటు ఇంద్రియ నియంత్రణను కలిగిస్తుంది. జాగరణ వల్ల మనస్సులోని తామసగుణం తగ్గి సత్వగుణం పెరుగుతుంది. లింగాభిషేకం ద్వారా కర్మబంధనాలు శమనమవుతాయని శాస్త్ర వచనం. బిల్వ పత్రాలతో శివారాధన చేస్తే "ఏక బిల్వం శివార్పణం" అన్నట్లు అపార పుణ్యఫలం లభిస్తుందని విశ్వాసం.

## ద్వాదశ జ్యోతిర్లింగాల మహిమ

భారత భూభాగంపై శివుడు 12 జ్యోతిర్లింగాలుగా వెలసి భక్తులకు దర్శనమిస్తున్నాడు. సోమనాథ్, మల్లికార్జున, మహాకాళేశ్వర్, ఓంకారేశ్వర్, కేదార్‌నాథ్, భీమశంకర్, కాశీ విశ్వనాథ్, త్రయంబకేశ్వర్, వైద్యనాథ్, నాగేశ్వర్, రామేశ్వరం, ఘృష్ణేశ్వర్ ఈ జ్యోతిర్లింగ దర్శనం జన్మ ధన్యమని శైవ సంప్రదాయం చెబుతోంది. మహాశివరాత్రి మనకు ఇచ్చే సందేశం ఒక్కటే శివుడు దేవాలయంలో మాత్రమే కాదు, ప్రతి జీవిలో ఉన్నాడు. అహంకారం, అసహనం, అసత్యం నిండిన ఈ కాలంలో శివ తత్త్వం మనకు శాంతి, సహనం, సమతుల్యతను నేర్పుతుంది. మనలోని అజ్ఞానాన్ని దహించి, ప్రేమ, సేవ, కరుణ గుణాలను పెంపొందించుకోవడమే ఈ మహా రాత్రికి ఇచ్చే నిజమైన అర్థం. పీట్ల శివకుమార్ సీనియర్ జర్నలిస్టు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం

# సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు



సంగారెడ్డి ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక. న్యూస్

పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు.నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి వున్నాను. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా మంత్రి దామోదర్ నరసింహ, జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాను. ఇంతటి విజయాన్ని అందించిన ఈ రెండు మున్సిపాలిటీల ప్రజలకు మరొక్కసారి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# " రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రయోజనాలు"



సదాశివనగర్, ఫిబ్రవరి13(తెలంగాణ పత్రిక):

ప్రతి రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యులుగా చేయడంతో తాము పండించిన పంటలను తామే అమ్ముకోవడంతో అధిక లాభాలు పొందవచ్చని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ రావు అన్నారు.శుక్రవారం సదాశివనగర్ మండల రైతు వేదికలో రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటుపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..రైతులు పండించిన ఉత్పత్తులను మార్కెట్‌లోకి తీసుక రావడానికి,వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొనడానికి వారి ఆర్థిక స్థితిగతు లను మెరుగుపర్చడానికి,రైతులకు సాంకేతికను పరిచయం చేయడం,మద్దతు ధరలు కల్పించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం రైతు ఉత్పత్తిదారుల సంస్థలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కొందరు రైతులు సభ్యులుగా చేరి కంపెనీల చట్టం,సహకార చట్టం ద్వారా గానీ రిజిస్ట్రేషన్ చేసి సేవలను ఆరంభించలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సహకార యూనియన్ హైదరాబాద్ ప్రిన్సిపాల్ భూక్య వెంకన్న,అసిస్టెంట్ రిజిస్ట్రార్ లక్ష్మణ్, సొసైటీ మాజీ అధ్యక్షులు కమలాకర్ రావు,ఏఎంసీ డైరెక్టర్ సురేష్,సీఈఓ విఘ్నేశ్ గౌడ్,రైతులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్‌లో మున్సిపల్ పీఠం కోసం పోటాపోటీ

- స్వతంత్రుల పై కన్నేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ ఉద్రిక్త పరిస్థితులు




పటాన్చెరు నియోజకవర్గం ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక

ఇస్నాపూర్ మున్సిపాలిటీలో చైర్మన్ పీఠం కోసం రాజకీయ ఉత్కంఠత నెల కొంది. మొత్తం 26 వార్డుల ఫలితాల్లో ఏ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాకపోవడం తో ఇరు ప్రధాన పార్టీల మధ్య తీవ్ర పోటీ కొనసాగుతోంది. మొత్తం స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 10 సీట్లు, బీఆర్ఎస్ 12 సీట్లు గెలుచుకోగా, 4 స్థానాల్లో స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. మ్యాజిక్ ఫిగర్‌కు బీఆర్ఎస్‌కు ఇంకా 2 సీట్లు, కాంగ్రెస్‌కు 4 సీట్లు అవసరమవుతున్న నేపథ్యంలో స్వతంత్ర కౌన్సిలర్లు కీలకంగా మారారు. ఈ నేపథ్యంలో స్వతంత్ర అభ్యర్థులను తమ వైపు తిప్పుకునేందుకు ఇరు పార్టీల నాయకులు ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. కౌంటింగ్ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొనగా, ఒక పార్టీ అభ్యర్థులను మరో పార్టీ బలవంతంగా తీసుకెళ్తోందని ఆరోపణలు వెల్లు వెత్తాయి. 13వ వార్డు స్వతంత్ర అభ్యర్థి లక్ష్మీనర్సింహా రెడ్డిని బీఆర్ఎస్ నేతలు తీసుకెళ్లినట్లు ఆరోపణలు వినిపించగా, 2వ వార్డు కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి నర్మదను బీఆర్ఎస్ నాయకులు బలవంతంగా తీసుకెళ్లినట్లు మరో వర్గం ఆరోపిస్తోంది. దీని పై ఇరు పార్టీల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసు కుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భారీగా మోహరి ంచగా, గుంపులను చెదరగొట్టే క్రమంలో స్వల్ప లాఠీచార్జ్ నిర్వహించినట్లు సమాచారం. ఇస్నాపూర్ మున్సిపల్ పీఠం కోసం సాగుతున్న ఈ రాజకీయ సమరం ఎటువైపు మలుపుతీసుకుంటుందో అన్న ఆసక్తి నెలకొంది. చైర్మన్ ఎన్నికలో నలుగురు స్వతంత్ర కౌన్సిలర్ల మద్దతు నిర్ణాయకంగా మారనుంది.

## సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో పోషకుల సమావేశం



ముధోల్: 13ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ కోలి గల్లి ప్రీ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం నర్సరి నుండి యూకేజి వరకు గల విద్యార్థుల పోషకులకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానాచార్యులు సారథి రాజు మాట్లాడుతూ శిశు మందిరాల లక్ష్యం, పోషక అవగాహన సదస్సు ఏర్పాటుకు గల కారణాల గురించి తెలియగా శ్రీ సరస్వతీ విద్యాపీఠం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్ ప్రధాన వక్తగా పాల్గొని పంచ పరివర్తన్ అంశాలైన కుటుంబ వ్యవస్థ, పర్యావరణ పరిరక్షణ, సమానత, మన విధులు, టివి , సెల్ ఫోన్ లో వాడకం, జంక్ ఫుడ్, హెల్తీ ఫుడ్ మొదలగు విషయాలపై మార్గదర్శనం చేశారు. ఈ సమావేశంలో 85 మంది పోషకులు పాల్గొని వారి అభిప్రాయాలను వెల్లడించారు. విద్యార్థుల మరియు పాఠశాల అభివృద్ధికి అవసరమైన సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా సంతృప్తని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు కొండావార్ సంజీవ్, పాఠశాల కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్ , ఆచార్యులు , పోషకులు, తదితరులు పాల్గొన్నారు.

## అష్ట గ్రామాభివృద్ధి అంశాల పై గ్రామసభ



ముధోల్: 13ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)

మండలంలోని అష్ట గ్రామాభివృద్ధిపై గురువారం గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో నూతనంగా ఎన్నికైన అష్ట సర్పంచ్ రావుల లావణ్య-శ్రీనివాస్ అధ్యక్షతనలో గ్రామ సభను చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధి, పారిశుధ్యం ప్రజా సమస్యల పైన చర్చించారు. గ్రామంలోని ఆయా వార్డుల్లో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు మురుగు కాలువలు దోమల నివారణ చర్యలు చేపట్టాలని, బహిరంగ ప్రదేశాల్లో చెత్త చర్యలు తీసుకునేల నిర్ణయించారు. గ్రామంలో అక్రమంగా నిర్మాణాలు అరికట్టడం, రోడ్లు డ్రైనేజీ పనులను చేపట్టేందుకు తీర్మానించారు. ముఖ్యంగా వేసవి కాలదృశ్య తాగునీటి పెద్దడి లేకుండా లీకేజీలను అరికట్టాలని నిశ్చయించారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని అధికారులకు తెలియజేశారు. రైతుల పంట పొలాల కు ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. పంచాయతీ కార్తిక భారం తగ్గించేందుకు ఎల్ఈడి వీధిదీపాలను ఏర్పాటు చేసి, ప్రమాదకరంగా ట్రాన్స్ఫార్మర్లను ఎత్తులో బిగించేందుకు విద్యుత్ అధికారులతో చర్చిస్తామన్నారు. వివో, అంగన్వాడి భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలని నిర్ణయించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలు, అధికారులు సహకరించాలని సర్పంచ్ కోరారు.

## ఇంద్రానగర్ చిన్న చెరువు అభివృద్ధి పనులకు నిధులు

- హైడ్రా కమీషనర్ రంగనాథ్ ను కలిసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక

రామంతాపూర్ డివిజన్ ఇంద్రానగర్ చిన్న చెరువు సమస్యలు ముఖ్యముగా పూడిక తీయటం చెరువు చుట్టూ ఉన్న వ్యర్ధాలను తొలగించటం అలాగే ఫెన్సింగ్ వెయ్యాలని బ్యూటీఫికేషన్ చెయ్యాలని పబ్లిక్‌కి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలనీ ఈ సమస్యలపై ఎమ్మెల్యే హైడ్రా కమీషనర్ రంగనాథ్ కు వినతి పత్రం ఇవ్వటం జరిగింది. సానుకూలంగా స్పందించిన కమీషనర్ సాధ్యమైనంత త్వరగా నిధులు సమకూరేలా ఏర్పాటు చేస్తాం అన్నారు. మెయిన్ రోడ్ రామంతాపూర్ చెరువు సుందరీకరణ కోసం రూ. 19 కోట్లు మంజూరు చేసినందుకు కమీషనర్ కు ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రం లో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు సురం శంకర్ చాంద్ పాషా ఆపిల్ శ్రీను మారుతీ ప్రేమ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన కొత్తపల్లి నాని

13ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)



సంగారెడ్డి మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జరిగినటువంటి పోలింగ్ చూసినట్లయితే కాంగ్రెస్ వైపు మొగ్గుచూపింది. ఇలాంటి అప్పుడు ప్రజలందరూ కూడా వారికి జయ రథం పటక తప్పదు అలాంటప్పుడు. నక్క నాగరాజ్ గౌడ్. కొత్తపల్లి నాని సంగారెడ్డిలో రికార్డు సృష్టించారు. ప్రతి విషయంలో నేనున్నానని ముందులో ప్రతి మనిషికి అవసర పడే విధంగా ఉండి ప్రతి మనిషి యొక్క అవసరాలు తీర్చి నేనున్నాను మీరు భయపడకండి అని చెప్పి ధైర్యం చెప్పి నిలబడి అందర్నీ కలిసికట్టుగా చేసి అలాంటప్పుడు ఆయన గెలుపొందడం అర్హనీయం. ప్రతి ఆడ మగ అందరూ వచ్చి ఆయనకు పూలమాలతో సత్కరించడం విశేషం అనిపించింది అంటే ఏదో ఎమ్మెల్యే గెలిచినా ఎంపీ గెలిచిన అలాంటి ఆలోచనలు రాకుండా ఆయనకు వచ్చిన ఆలోచనలు ప్రతి మనిషిలో ఒక మనిషి ఉంటాడని దేహంతో ఆయన ముందుకు నడిచాడు. అట్లాంటప్పుడు 15 గాని 20 గాని ఓట్లతో గెలిచినప్పుడు ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేని నాని గెలిచిందంటే సంగారెడ్డిలో ఆగే. ఇట్లాంటప్పుడు కొండపల్లి నాని అనే వాళ్ళు చాలామంది ఉంటే సంగారెడ్డి ఎప్పుడో డెవలప్ అయ్యేది గాని సంగారెడ్డి డెవలప్మెంట్ కాకుండా చేసేది పార్ట లే. ప్రతి మున్సిపాలిటీలో గెలిచినటువంటి అభ్యర్థులు గెలిస్తే కాంగ్రెస్ నుంచి గెలిచిన అభ్యర్థులు పైసలు వంచి గెలిచారని ఆయన చెప్పడం జరిగింది. నేను మాత్రం ఒక రూపాయి ఖర్చు పెట్టలేను నా యొక్క కారు కిరాయి నా యొక్క డీజిల్ కిరాయి మాత్రమే నేను పెట్టుకున్నాను మాత్రం లక్షల లక్షలు పెట్టుకునే శక్తి నాకు లేదని ఆయన స్పష్టం చేశారు. ఇట్లాంటప్పుడు కొత్తపల్లి నాని ఉన్నటువంటి ఏరియాలో చెప్పిందే వేదం. ఆయన చెప్పిందంటే ప్రజలందరూ విని రకంగా మనసుకున్నాడు. ప్రజలు కూడా అలా ఉండి ఒక నాయకుడిని ఎన్నుకొని ఆ నాయకుని వెంబడి ఉండి మాకు ఈ పనులు కావాలని స్వార్థంతో కాకుండా ఆధీనంలో ఉన్నటువంటి మీ పార్టీకి మేము ఓటేస్తున్నాం మాకు ఈ పనులు చేయండి అని చేసే స్తోమత ఉండాలి. ప్రతి సంవత్సరం నడుస్తున్నటువంటి ఎలక్షన్లు వాటిని ఎవరు సరిదిద్దాలి అని సంధిద్దంలో గవర్నమెంట్ మండిపడుతుంది. ఏం చేసినా ఏం చేయకపోయినా ప్రజలు గౌరవించే విధానాన్ని మనం ఎన్నుకొని. ఆయన్ని కొత్తపల్లి కొత్తపల్లి నాని అనే విధానంతో ముందుకు వస్తున్నారు ఎవరు ఏం చేసినా తగ్గేదే లేదంటూ ముందుకు వచ్చి నేను గెలుస్తాను నేను ప్రజలకు సేవ చేస్తాను అని సంకల్పంతో ఆయన వచ్చింది సంగారెడ్డిలో.

# ఆద్యంతం ఉత్కంఠతో సాగిన మెదక్ పురపోరు

- కీలకం కానున్న బిజెపి 2 కౌన్సిలర్లు
- అత్యల్ప మెజారిటీ 1 ఓటు అధిక మెజారిటీ 308 ఓట్లు
- ఎ పార్టీకి కూడా స్పష్టమైన మెజారిటీ ఇవ్వని మెదక్ పురప్రజా
- పార్టీలన్నిటిని సశీదిగ్దంలో పారెసిన ఓటర్లు
- కాంగ్రెస్ 14 బిఆర్ఎస్ 15 బిజెపి 2 బిఎస్పి1
- అన్ని పార్టీలలో కీలకనేతలను ఓడించిన ఓటర్లు
- గెలిచిన వాళ్ళలో సగం కౌన్సిలర్ లు కొత్త ముఖాలే

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 ఫిబ్రవరి



మెదక్ పురపోరు ఆద్యంతం ఉత్కంఠతో సాగింధి. మెదక్ మునిసిపాలిటీ లో 32 వార్డ్ లకు గాను ఒక వార్డ్ 32వ వార్డ్ ఏకగ్రీవంగా ఎన్నిక కాగ మిగత 31 వ వార్డులకు ఓట్ల లెక్కింపు 3 రౌండ్లు గా శుక్రవారం ఉదయమ్ 8 గంటలకు మెదక్ వెస్లీ కలశాలలో ప్రారంభమైందీ. మోదటి రౌండు లో 11వార్డ్ లలో ఓట్ల లెక్కింపు కు గాను 6 వార్డ్ లలో బిఆర్ఎస్ 4 వార్డ్ లలో కాంగ్రెస్ 1వార్డ్ లో బిజెపి గెలుపోంధింధి.రెండవ రౌండ్లో 10 వార్డ్ లలో ఓట్ల లెక్కింపు కు గాను 5 వార్డ్ లలో బిఆర్ఎస్ 4 వార్డ్ లలో కాంగ్రెస్ 1 వార్డ్ లో బిఎస్పి గెలుపోంధింధి.మూడవ రౌండ్లో 10 వార్డ్ లలో ఓట్ల లెక్కింపు కు గాను 4 వార్డ్ లలో బిఆర్ఎస్ 5 వార్డ్ లలో కాంగ్రెస్ 1వార్డ్ లో బిజెపి గెలుపోంధింధి.మోత్తానికి 32 వార్డులకు గాను 14 వార్డులు కాంగ్రెస్ 15 వార్డులు బిఆర్ఎస్ 2 వార్డులు బిజెపి1వార్డ్ బిఎస్పి గెలుపొందాయి.తధుపరి మున్సిపల్ చైర్మన్ పధవి ఎన్నిక కీలకం కానున్నది.

## ఉప్పల్ పెద్ద చెరువు (హైకోర్టు కాలనీ -హెచ్ఎంటి చెరువు)కి మహర్దశ మాజీ కార్పొరేటర్ బన్నాల గీత

- 30 కోట్ల మెదలతో హైకోర్టు కాలనీ హెచ్ఎంటి చెరువుకు మహర్దశ
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కృషి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక



నాడు హైకోర్టు కాలనీ హెచ్ఎంటి నగర్ రోడ్డు సాధించే విషయంలో బండారి రాజిరెడ్డి సక్సెస్, నేడు ఉప్పల్ పెద్ద చెరువు (హైకోర్టు కాలనీ హెచ్ఎంటి) 30 కోట్లతో చెరువు సుందరీకరణ విషయంలో బండారి లక్ష్మారెడ్డి సక్సెస్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు చిల్కానగర్ బీరప్ప గడ్డ డివిజన్, ప్రజలు. ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ పెద్ద చెరువు ( హైకోర్టు కాలనీ హెచ్ఎంటి చెరువు) చిల్కానగర్ డివిజన్ కి ఆనుకొని ఉన్న ఈ చెరువుకి ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కృషితో 30 కోట్ల రూపాయలు చెరువు సుందరీ కరణకు కేటాయించడం జరిగింది. ఉప్పల్ ఎమ్మెల్యే కృషి ఫలించిందని చిల్కానగర్ డివిజన్ ప్రజల కోరిక ఆనాడు బండారి రాజిరెడ్డి నేడు బండారి లక్ష్మారెడ్డి ఉప్పల్ పెద్ద చెరువు సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని మాజీ కార్పొరేటర్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు ఇక చిల్కానగర్ డివిజన్ ప్రజలకు మరియు బీరప్ప గడ్డ డివిజన్ ప్రజలకు దోమల బెడద తో శాశ్వత పరిష్కారం జరుగుతుందని తొందరలో చెరువుని పూర్తిగా ఖాళీ చేసి మూడు ఫీట్ల పూడికతీత తీయించి చెరువు సుందరీ కరణ పనులు మొదలవుతాయని అన్నారు ఆనాడు చెరువు సుందరీకరణ విషయంలో ప్రజలకు హెచ్ఎంటి నగర్ వైపు హైకోర్టు కాలనీ వైపు ఉన్న ప్రజలకు రహదారి ఉండాలని ప్రయత్నం చేశారు, ఈనాడు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చెరువు సుందరీకరణను కూడా వారే చేపట్టడం చాలా అభినందనీయమని చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు శుక్రవారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి తో కలిసి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ చిల్కానగర్ డివిజన్ నాయకులతో కలిసి హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు ఉప్పల్ పెద్ద చెరువు హైకోర్టు కాలనీ హెచ్ఎంటి నగర్ చెరువుకి 30 కోట్ల నిధులు శాంక్షన్ చేసినందుకు వారికి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో ఎలక్ట్రిసిటీ అధికారులతో ‘బస్తీ బాట‘..

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం!

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక



వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లోని వెంకట్ రెడ్డి నగర్ శ్రీనివాసపురం, మధురనగర్ వాసవి నగర్ కాలనీ ల లో బస్తీ బాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇటీవల జరిగిన అగ్నిప్రమాద ఘటనను దృష్టిలో ఉంచుకుని ఎలక్ట్రిసిటీ అధికారులతో కలిసి అరుణ్ కాలనీల్లో పర్యటించారు. పర్యటనలో భాగంగా కాలనీ వాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు ముఖ్యంగా అవసరమైన చోట కొత్త ఎలక్ట్రిక్ పోల్స్ ఏర్పాటు ప్రమాదం జరిగే స్థలాలో కేబుల్స్ మార్పు డిమాండ్‌కు తగ్గట్టుగా సింగిల్ ఫేస్ నుండి 3-ఫేస్ కనెక్షన్లకు మార్పు చేయాలని ప్రజలు కోరారు ఈ సమస్యలన్నింటినీ మన ప్రియతమ నాయకులు ఉప్పల్ నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది కాలనీ వాసుల ఇబ్బందులను గమనించి వారం రోజుల్లోనే ఈ పనులన్నీ పూర్తి చేయిస్తానని ఆకారపు అరుణ్ ప్రజలకు మాట ఇచ్చారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ డి ఈ రవీందర్ రెడ్డి ఏ ఈ లావణ్య ఇతర ముఖ్య కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు

# సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పెద్ద చంద్రన్న వర్గంలో చేరికలు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, న్యూడెమోక్రసి పెద్ద చంద్రన్న పాకాల కొత్తగూడ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలోనే కొనసాగుతామని, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పార్టీ డివిజన్ కమిటీ సభ్యుడు, అఖిల భారత కార్మిక సంఘం సమాఖ్య (ఐఎఫ్ టి యు) జిల్లా సహాయ కార్యదర్శి కొత్తగూడ, గంగారం ఏరియా కమిటీ కార్యదర్శి కా,, పసునూరి రాయమల్లు నాయకత్వంలో, పార్టీ ప్రజా సంఘాల కార్యకర్తలు, నాయకులు అయిన కా,, కాసర్ల లక్ష్మయ్య, కా,, చల్లా మహేందర్ , కా,, ఈక ప్రమీల తదితరులు సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ పెద్ద చంద్రన్న వర్గంలో కొనసాగుతామని, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీలో చేరారు. 2013లో పార్టీ చీలిన సందర్భంలో ఈ పార్టీ లో ఉన్నామని, 2024 లో సాదినేని, చిట్టి పాటీ లాతో ముఠాగా ఏర్పడి, గ్రూప్ లో చేరిన సందర్భంలో వారితో వెళ్లామని రాజకీయ, సిద్ధాంత, నిర్మాణ సమస్యలతో కొట్టు మిట్టాడుతూ గ్రూప్ రాజకీయాలతో ప్రజల, కార్యకర్తల సమస్యలు పట్టించుకునే స్థితిలో ఆ పార్టీ లేనందున తిరిగి, సీపీఐ (ఎం ఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ పెద్ద చంద్రన్న వర్గంలో



కొనసాగుతామని ప్రకటించారు. తదానంతరం సీపీఐ (ఎం ఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ రాష్ట్ర కమిటీ నాయకులు కా,, గోపన్న పార్టీ కండువలు వారి భుజస్కంధాల పై వేసి, పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా నాయకులు కా,, సిద్ద బోయిన జీవన్, కా,, జిట్టా బోయిన రామచంద్రు, కా,, వల్లపు సాంబరాజు, తదితరలు పాల్గొన్నారు.

# బోధన్ మునిసిపల్ పీఠం హస్తం వైపు

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 13..

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని పట్టణ ఓటర్లు హస్తం వైపు మొగ్గు చూపారు. బోధన్ పట్టణ మున్సిపాలిటీలోని 38 మొత్తం వార్డులకు బుధవారం ఎన్నికలు జరిగాయి. ఈ సందర్బంగా శుక్రవారం పట్టణంలోని విజయమేరీ పాఠశాలలో కౌంటింగ్ కేంద్రం ఏర్పాటు చేసి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. 1వార్డు వేములపల్లి లక్ష్మి (కాంగ్రెస్) 2.మీర్ గౌస్ (కాంగ్రెస్), 3.హర్షి అంజిమ్ (ఎంఐఎం), 4.సమీనా (కాంగ్రెస్), 5.షేక్ సమీర్ (ఎంఐఎం), 6. మొహమ్మద్ జహీర్ (కాంగ్రెస్), 7.ఇర్ఫానా పీర్దౌస్ (ఎంఐఎం), 8.రజియా బేగం (ఎం ఐ ఎం), 9. దూలిపాల పౌల్ (కాంగ్రెస్), 10.ఎర్నాల పోషవ్వ (కాంగ్రెస్), 11.కొలిపాక రేణుక (బీజేపీ), 12.మొహమ్మద్ అలిమొద్దీన్ (ఎంఐఎం), 13.లంక రవి (కాంగ్రెస్), 14.బర్సు జ్యోతి (కాంగ్రెస్), 15.గుమ్మల అశోక్ రెడ్డి (బిఆర్ఎస్), 16.మిద్దెల దివ్య (ఇండిపెండెంట్), 17.ఎండీ హనీఫ్ (కాంగ్రెస్), 18.ఇలియాస్ అలీ (ఎంఐఎం), 19.ఆఫారిన్ బేగం (బిఆర్ఎస్), 20.ఆఫారిన్ (కాంగ్రెస్), 21.ముబీన్ అహ్మద్ (బి ఆర్ ఎస్), 22.మిద్దెల రామంరాజు (కాంగ్రెస్), 23.సహన సుల్తానా (కాంగ్రెస్), 24.లక్ష్మి (బిఆర్ఎస్), 25.తూము శరత్ రెడ్డి (కాంగ్రెస్), 26.అంకు దామోదర్ (కాంగ్రెస్), 27.మొహమ్మద్ ఆన్సర్ అహ్మద్ (ఎంఐఎం), 28.రసీమా బేగం ( ఎం ఐ ఎం), 29.రాజులదేవి పూజిత (బీజేపీ),




30.వాలిద్దీన్ (ఎంఐఎం), 31.ఉజ్మా బేగం (ఎంఐఎం), 32.వసీమ సుల్తానా (ఎంఐఎం), 33.గుంత అబ్బవ్వ (బీజేపీ), 34.ముషీర్ బాబా (బిఆర్ఎస్), 35.తూము పద్మ (కాంగ్రెస్), 36.సబా బేగం (కాంగ్రెస్), 37.ఆది నారాయణ ( కాంగ్రెస్), 38.ఖాజా కౌసర్ (ఎంఐఎం)లు గెలిపోందినట్లుగా ఎన్నికల అధికారులు ప్రకటించారు. మొత్తం 38వార్డులకు గాను కాంగ్రెస్ 17స్థానాలు, ఎంఐఎం 12 స్థానాలు, బీఆర్ఎస్ 5స్థానాలు, బీజేపీ 3స్థానాలు, స్వతంత్ర అభ్యర్థి 1స్థానం గెలుచుకున్నారు. ఏ పార్టీ కి స్పష్టమైన మెజారిటీ పట్టణ ప్రజలు అందించలేదు. కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ పీఠం కైవసం చేసుకోనుంది.

# కొత్తగూడెం మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఫలితాలు ప్రకటింపు

- కాంగ్రెస్ సీపీఐ సమాన స్థానాలు
- ఉత్కంఠ భరితంగా ముగిసిన ఓట్ల లెక్కింపు

కొత్తగూడెం, ప్రతినిధి: ఫిబ్రవరి 13 ( తెలంగాణ పత్రిక)

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ రెండవ సాధారణ ఎన్నికల ఫలితాలను అధికారులు అధికారికంగా ప్రకటించారు. మొత్తం 60 డివిజన్లకు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ మరియు భారత కమ్యూనిస్టు పార్టీ తలా 21 స్థానాలు గెలుచుకుని సమాన ఆధిక్యాన్ని సాధించాయి. భారత రాష్ట్ర సమితి 9 స్థానాలు గెలుచుకోగా, స్వతంత్ర అభ్యర్థులు 7 స్థానాల్లో విజయం సాధించారు. భారతీయ జనతా పార్టీ, భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తలా ఒక స్థానంతో సరిపెట్టుకున్నాయి.

**ఉత్కంఠగా సాగిన ఓట్ల లెక్కింపు**

ఉదయం ప్రారంభమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగింది. కొన్ని డివిజన్లలో స్వల్ప మెజారిటీలతో ఫలితాలు వెలువడగా, మరికొన్ని డివిజన్లలో భారీ ఆధిక్యాలు నమోదయ్యాయి. ఫలితాల ప్రకటనతో అభ్యర్థుల అనుచరులు సంబరాలు జరుపుకున్నారు.

**అత్యధిక మెజారిటీలు**

డివిజన్ 45లో కాంగ్రెస్ అభ్యర్థి దంతేబోయిన నరేష్ 758 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. డివిజన్ 6లో భుక్యా శ్రీనివాసరావు 608 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున డివిజన్ 50లో దాసరి శ్రీనివాస్ 531 ఓట్ల మెజారిటీతో గెలిచారు.




**కీలక విజయాలు**

డివిజన్ 25లో కనుకుంట్ల శ్రీనివాసరావు 295 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందగా, డివిజన్ 60లో భీమా శ్రీవల్లి 434 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. డివిజన్ 1లో స్వతంత్ర అభ్యర్థి సీరాపు సుగుణ 76 ఓట్ల తేడాతో గెలవడం గమనార్హం.

**అధికార స్థాపనపై ఆసక్తి**

కాంగ్రెస్, భారత కమ్యూనిస్టు పార్టీ సమాన స్థానాలు గెలుచుకోవడంతో కార్పొరేషన్‌లో అధికార స్థాపనపై రాజకీయ సమీకరణాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. స్వతంత్ర సభ్యుల మద్దతు కీలకంగా మారే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో భవిష్యత్ పాలనపై స్థానికంగా చర్చలు వేడెక్కుతున్నాయి.

# ప్రజల ఆరోగ్యం ప్రమాదంలో పడితే మాటలు కాదు చర్యలు అవసరం

- బిజెపి నాయకులు బీరప్ప గడ్డ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శివ కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక

చిలకనగర్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గోనె శ్రీకాంత్ సహకారంతో డివిజన్‌లో దోమల నివారణ కోసం ఫాగింగ్ కార్యక్రమం నిర్వహించాం ఎవరైనా చేస్తారని ఎదురు చూడలేదు ప్రజల కోసం ముందుకొచ్చాం దోమల వల్ల వచ్చే వ్యాధులపై అప్రమత్తత ప్రతి వీధిలో ఫాగింగ్ నిర్వహణ ప్రజల ఆరోగ్యం పై రాజీ లేని కట్టుబాటు ప్రజల సమస్యలు కనిపించకపోవడం నాయకత్వం కాదు ప్రజల మధ్య ఉండి సమస్యలు పరిష్కరించడం నిజమైన నాయకత్వం మాటల రాజకీయాలు కాదు పని చేసే రాజకీయాలు మా లక్ష్యం. మన ప్రాంతం సురక్షితంగా ఆరోగ్యంగా ఉండే వరకు ఇలాగే పోరాటం కొనసాగుతుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పిట్ల రామచంద్రశీ పిట్ల శ్రీనివాస్ నరసింహ యాదవ్ రమణా రెడ్డి బుగ్గ సాయిబాబా పాస్తం సురేష్ కానుకుంట్ల కార్తిక్ రెడ్డి గుమ్మిడేల్లీ గుణాకర్





పవన్ సాయి చరణ్ పాల్గొన్నారు.

# కొత్తగూడెం కార్పొరేషన్ 25వ డివిజన్‌లో కాంగ్రెస్ విజయం

- 295 ఓట్ల మెజారిటీతో కనుకుంట్ల శ్రీనివాసరావు గెలుపు

కొత్తగూడెం నియోజకవర్గ ప్రతినిధి ఫిబ్రవరి 13( తెలంగాణ పత్రిక)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని 25వ డివిజన్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కనుకుంట్ల శ్రీనివాసరావు తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వేములపల్లి ప్రసాద్ బాబు పై 295 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉత్కంఠభరితంగా సాగగా, చివరికి 295 ఓట్ల స్వల్ప ఆధిక్యంతో కనుకుంట్ల శ్రీనివాసరావు విజేతగా నిలిచారు. ఫలితాలు వెలువడిన వెంటనే కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు వెల్లివిరిశాయి. ఈ విజయంతో 25వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగిందని పార్టీ నాయకులు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని విజేత శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 ఫిబ్రవరి

మెదక్ జిల్లాలో నాలుగు మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మెదక్ నర్సాపూర్ రామాయంపేట తూప్రాన్ మున్సిపాలిటీల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలకు భంగం వాటిల్లకుండా జరిగాయన్నారు.మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను కలెక్టరేట్లోని కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎన్నికల పరిశీలకులు రవి కిరణ్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ , ఆర్డీవో రమాదేవి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి డీఎస్పీ ప్రసన్న కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

## ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ టోర్నమెంట్‌కు హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక

బాబురావు గార్డెన్ కాచవాద సింగారం లో షరీఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఫ్రెండ్స్ క్రికెట్ క్లబ్ టోర్నమెంట్ ఉప్పల్- సీసన్ 1 కార్యక్రమానికి బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో ముందుండాలని క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణను పెంపొందిస్తాయని అన్నారు ఇలాంటి టోర్నమెంట్లు యువ క్రీడాకారులకు ప్రోత్సాహం కలిగించి వారి ప్రతిభను వెలికితీసే వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. క్రీడా రంగ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆనందోత్సవాల మధ్య కళాశాల వార్షికోత్సవం

- లక్ష్యాల దిశగా నడిపించేది విద్య




సదాశివనగర్, ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం వార్షికోత్సవం, స్పోర్ట్స్ డే,ఫేర్‌వేల్ డే సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ సింగం శ్రీనివాస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ....ధనంతో ఎవరినైనా కొనవచ్చని,కాని సరస్వతీ దేవిని కొనలేరన్నారు. విద్యార్థులు మంచి ఫలితాలను తీసుకు రావాలని, క్రమశిక్షణతో జీవితంలో మంచి ఉన్నతిని సాధించాలని ఆకాంక్షించారు. పరీక్షలు సమీపిస్తున్నందున ప్రణాళికాబద్ధంగా చదివి మంచి ప్రతిభ కనబరచాలని కోరారు. వివిధ రకాల పోటీల్లో విజేతలకు బహుమతులు అందచేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సరోజినీ నాయుడు జయంతి

ముధోల్:13ఫిబ్రవరి(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ఉన్నత పాఠశాలలో సరోజినీ నాయుడు జన్మదినాన్ని శుక్రవారం విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడు తూ సరోజినీ నాయుడు స్వాతంత్ర్య సమరయోధురాలు, ప్రతిభా వంతమైన కవయిత్రి అని కొనియాడారు. ఆమెకు మహాత్మా గాంధీ "నైటింగేల్ ఆఫ్ ఇండియా"గా గుర్తింపు ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ పంపిణీ




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముచ్చర్ల గ్రామంలో ప్రధానమంత్రి ఉజ్వల యోజనలో భాగంగా ముచ్చర్ల గ్రామానికి చెందిన పదిమంది లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు రావడంతో బూత్ అధ్యక్షులు గాడి చర్ల రాకేష్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ నక్క ప్రశాంత్ ఉప సర్పంచ్ కోల రాజు వార్డ్ మెంబర్ లు గొండ్లే తిరుపతి బోనకొండ నవీన్ అవునురి కృష్ణ కార్యకర్తలు చింత ప్రవీణ్ అవునూరి అశోక్ తో పాటు బిజెపి నాయకులు లబ్ధిదారులకు అందించారు ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

## వెబ్ కాస్టింగ్ సెంటర్‌ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, తెలంగాణ పత్రిక

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ సెంటర్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శుక్రవారం పరిశీలించారు.సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలోని సినారె కళామందిరాల్లో కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా, వెబ్ కాస్టింగ్ సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు. పరిశీలనలో కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, శ్రావణ్, ఈడీఎం శ్రీనివాస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ముల్కనూరు డైరీ ఫామ్ సందర్శించిన భానుపురి డైరీ డైరెక్టర్స్.




చిలుకూరు ఫిబ్రవరి 13:( తెలంగాణ పత్రిక )

ముల్కనూరు మహిళా సహకార సంగం డైరీ ఫార్మ్‌ను చిలుకూరు ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో అధ్యక్షులు వాడపల్లి రమేష్, సీఈఓ నంద్యాల అఖిల్ రెడ్డిల సమక్షంలో భానుపురి డైరీ రైతు ఉత్పత్తిదారుల సహాయ సహకారుల సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు హనుమకొండ జిల్లాలో భీమదేవరపల్లి మండలం, ముల్కనూర్ గ్రామంలో 25 వేల మంది సభ్యత్వం మరియు వాటాదారులతో నిర్వహిస్తున్న మహిళా సహకార సంఘం డైరీ ఫార్మ్ లో సందర్శించడం జరిగింది,డైరీ ఫామ్ లో రైతుల నుండి సేకరిస్తున్న పాల ద్వారా పాలు,పెరుగు,నెయ్యి, లస్సి, బాదంపాలు, మరియు స్వీట్స్ ఎలా తయారు చేస్తున్నారు వాటిని ఏ విధంగా మార్కెట్లో అమ్మకాలు జరుపుతు న్నారు, వాటిని ఎలా తయారు చేస్తున్నారు అని తెలుసుకోవడం జరిగింది అలాగే మిషనరీల దగ్గరకు వెళ్లి తయారీ విధానాన్ని చూసి తెలుసుకోవడం జరిగిందని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో, భానుపురి డైరీ రైతు ఉత్పత్తిదారుల సంస్థ డైరెక్టర్లు నెల్లూరి నాగేశ్వరావు, కొడారి రాము, కందుకూరి కృష్ణమూర్తి, పులగం ప్రభాకర్, ఉపేందర్, వెంకటరమణ, శిరీష, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

తెలంగాణ పత్రిక/దమ్మపేట (ఫిబ్రవరి 13)



అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సహకారంతో దమ్మపేటకు చెందిన నలుగురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు అయ్యాయి. వైద్య ఖర్చుల రీయింబర్స్ నిమిత్తం రూ.1,54,500/- విలువ చేసే నాలుగు చెక్కులను సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధికి వారి చేత అర్జీ పెట్టుకునేట్లు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు మంజూరు కావడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అత్తులూరి వెంకటరామారావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు చక్రయ్య, కుప్పాల రాంబాబు పాల్గొన్నారు.

## ఐజేయూ ఆధ్వర్యంలో పదోవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్ ల పంపిణీ

- సమాజ అభివృద్ధిలో విద్యే మౌలిక శక్తిగా నిలుస్తుంది
- టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రంలో సమాజ అభివృద్ధిలో విద్యే మౌలిక శక్తిగా నిలుస్తుంది అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ టియుడబ్ల్యూజే ( ఐజేయు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు కొత్తగూడ మండల ఐజేయూ కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడ మండలం లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో పదోవ తరగతి చదువుతున్న విద్యార్థులకు,ఎగ్జామ్ ప్యాడ్ ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐజేయూ కొత్తగూడ మండల అధ్యక్షుడు ఎస్.కె. సల్మాన్ పాషా అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మినారాయణ, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యా యుడు నెల్లుట్ల భాస్కర్, ట్రైబల్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, టియుడబ్ల్యూజే (ఐజేయు) గూడూరు మండల అధ్యక్షుడు గుర్రపు యాకాంబ్రం, కోశాధికారి కుందూరు కర్ణాకర్ రెడ్డి లు ముఖ్య అతిథిలుగా హాజరైనారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విద్య అనేది వ్యక్తి జీవితాన్నే కాదు, సమాజ భవిష్యత్తును మార్చే శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ఉపాధ్యాయులు ఎటువంటి స్వార్థం లేకుండా, విద్యార్థుల కోసం తమ జీవితాలను అంకితం చేస్తున్నారని ప్రశంసించారు. విద్యార్థులు ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకుని, క్రమశిక్షణతో చదువుకుంటే తప్పకుండా విజయ శిఖరాలను చేరుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అవసరాలను ముందుగానే గుర్తించి వారికి అవసరమైన సామగ్రిని అందించడం జర్నలిస్ట్ సంఘం సేవాభావానికి నిదర్శనమని, ఈ



కార్యక్రమం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు, చదువుపై మరింత దృష్టి కేంద్రీకరించేలా ప్రోత్సహించిందని మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ అభినందించారు. సమాజానికి వార్తలు అందించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు వెలుగు చూపే కార్యక్రమాలు చేపడుతూ టీయూడబ్ల్యూజే ఐజేయూ సంస్థ ఆదర్శంగా నిలుస్తోందని, విద్యాభివృద్ధే లక్ష్యంగా జర్నలిస్టులు చేపడుతున్న ఈ తరహా కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నెల్లూట్ల భాస్కర్ ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఐజేయు జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, మహమ్మద్ అజ్మీర్, శెట్టి పరశురాములు, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, దేసూ వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి తీగల ప్రేమ్ సాగర్, గంగిశెట్టి రాకేష్ వర్మ, ముఖ్య సలహాదారులు బొజ్జ సునీల్, ఉబ్బని శ్రీహరి, దామెర అశోక్, బిక్షపతి, దేవేందర్, సుధాకర్, చాపల శ్రీనివాస్, నాంపల్లి రాజ్ కుమార్, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## తొలి మున్సిపాలిటీ హస్తగతం ఫలించిన ఎమ్మెల్యే వ్యూహారచన






అశ్వారావుపేట ఆర్‌సి, ఫిబ్రవరి 13,తెలంగాణ పత్రిక.

అశ్వారావుపేట నియోజకవర్గం ఏర్పడిన తరువాత తొలిసారిగా నిర్వహించిన మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. మొత్తం 22 వార్డులు కలిగిన అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ 17 వార్డులను కైవసం చేసుకొని స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించింది. ఈ ఫలితంతో స్థానిక రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీ బలాన్ని మరోసారి చాటుకుంది. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా పోటీ చేసిన ఆరో వార్డు నాయకురాలు జూపల్లి శశికళ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం విశేషంగా నిలిచింది. ఆమె విజయం నేపథ్యంలో కాంగ్రెస్ శ్రేణులు, జూపల్లి అభిమాన సంఘాలు సంబరాలు జరుపుకుంటూ భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించాయి. జూపల్లి దంపతులను అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకెళ్లి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ విజయానికి స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అమలు చేసిన వ్యూహారచన ప్రధాన కారణమని కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గత పది రోజులుగా ఎమ్మెల్యే స్వయంగా ప్రజల్లో తిరుగుతూ వినూత్న ప్రచారం నిర్వహించారు. స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకుడు జూపల్లి రమేష్ ప్రజల్లో ఉన్న వ్యక్తిగత ఆదరణ కూడా పార్టీకి కలిసివచ్చిందని నాయకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లడం ద్వారా ఓటర్లను ఆకర్షించగలిగారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా అమలు చేయలేని హామీలకు దూరంగా ఉండి, ఇప్పటికే జరిగిన అభివృద్ధినే ప్రధాన అజెండాగా తీసుకోవడం కాంగ్రెస్ విజయ రహస్యంగా విశ్లేషిస్తున్నారు. ప్రత్యర్థి బీఆర్ఎస్ నాయకులు విస్తృత హామీలు ఇచ్చినా చివరికి ఓటర్లు కాంగ్రెస్ వైపే మొగ్గు చూపారు. విజయం అనంతరం ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ, తన నియోజకవర్గంలో తొలి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీకి అందించిన ప్రతి ఓటరికి జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. ఈ విజయం తమ బాధ్యతను మరింత పెంచిందని, ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో మరోసారి రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చూడటమే లక్ష్యమని పేర్కొన్నారు. జూపల్లి రమేష్ మాట్లాడుతూ, తన కుటుంబాన్ని సొంత కుటుంబంగా భావించి ఆశీర్వదించిన అశ్వారావుపేట ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు అవసరమైన ప్రతి సందర్భంలో కుటుంబ సభ్యుడిలా ముందుండి సేవ చేస్తానని హామీ ఇచ్చారు. వేలాది మందితో సాగిన విజయయాత్ర తమ కుటుంబానికి చిరస్మరణీయమైందని, కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

### కాంగ్రెస్ విజయానంతరం కొత్త చర్చలు

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీ వచ్చినప్పటికీ, తదుపరి కీలక పదవుల కేటాయింపుపై స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. గెలిచిన 17 మంది కార్పొరేటర్లలో అధిక శాతం బీసీ సామాజిక వర్గానికి చెందినవారే ఉండటంతో, ఉపాధ్యక్షుడు లేదా ఇతర ముఖ్య పదవులు ఎవరికి దక్కనున్నాయన్న ఆసక్తి నెలకొంది. మొదటి పదవి జనరల్ మహిళకు కేటాయించబడిన నేపథ్యంలో చైర్‌పర్సన్ పదవి దాదాపు ఖరారైందని భావిస్తున్నప్పటికీ, తదుపరి పదవుల విషయంలో బీసీ వర్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కొందరు ఆశావాహులు ఇప్పటికే తమ అవకాశాలపై లెక్కలు వేసుకుంటుండగా, విజయోత్సవాల అనంతరం జరిగే తొలి రాజకీయ చర్చ ఇదేనని స్థానికంగా ప్రచారం జరుగుతోంది. ఈ పరిణామాలు అశ్వారావుపేట మున్సిపల్ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు దారితీయనున్నాయా అనే అంశం పై ప్రజల్లో ఆసక్తి నెలకొంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయాలపై తదుపరి రాజకీయ దిశ ఆధారపడి ఉండనుందని విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు

## బోధన్ మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ భద్రత ఏర్పాట్లను క్షుణంగా పరిశీలించిన సి.పి.సాయి చైతన్య

తెలంగాణ పత్రిక బోధన్ మండలం. ఫిబ్రవరి 13..

నిజాంబాద్ జిల్లా బోధన్ మునిసిపల్ ఎన్నికల పరిధిలోని, బోధన్‌లొ జరుగుతున్న కౌంటింగ్ భద్రత ఏర్పాట్ల ప్రక్రియను నిజామాబాదు పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గారు మాట్లాడుతూ కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బి.ఎన్.ఎస్.ఎస్ (గతంలో సెక్షన్ 144 కింద ) నిషేధ ఆజ్ఞలు విధించడం జరిగిందని దీని ప్రకారము ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమి కూడవద్దని అన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు అంచల బందోబస్తు ఏర్పాటు చేశామని , సాయుధ బలగాలు మరియు క్విక్ రెస్పాన్స్ టీమ్స్ నిరంతరం పహార కాస్తున్నాయని , కౌంటింగ్ హాలు లోకి కేవలం అభ్యర్థులు వారి ఎన్నికల ఏజెంట్లు కౌంటింగ్ ఏజెంట్లు మరియు విధి నిర్వహణలో ఉన్న సిబ్బందిని మాత్రమే అనుమతించాలని అందరూ తప్పనిసరిగా జిల్లా ఎన్నికల అధికారి జారీ చేసిన గుర్తింపు కార్డులు కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలను తూ.చా తప్పకుండా పాటించాలని, అభ్యర్థులు మరియు రాజకీయ పార్టీల ప్రతి నిధులు పోలీసులకు సహకరించి శాంతియుతంగా కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన చూడాలని తెలియజేశారు. ఈ సందర్భముగా బోధన్ సబ్ కలెక్టర్ శ్రీ వికాస్ మహంతో, బోధన్ మున్సిపల్ కమిషనర్. బోధన్ ఎమ్మార్వో విటల్ శ్రీ జాదవ్



కృష్ణ , బోధన్ ఏసిపి శ్రీ శ్రీనివాస్, బోధన్ ఎస్. హెచ్.ఓ శ్రీ వెంకటనారాయణ, బోధన్ రూరల్ సీఐ శ్రీ విజయబాబు, రుద్రూర్ సిఐ శ్రీకృష్ణ, మరియు ఎస్సైలు మచ్చేందర్ రెడ్డి వంశీ, మనోజ్, చంద్రమోహన్, సునీల్ , భాస్కరాచారి, సాయిన్న, రమ మరియు ఎన్నికల పరిశీలకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# 170 ఓట్ల తేడాతో కాంగ్రెస్ "చె"జార్చుకున్న వార్డులు 7

**- అతి స్వల్ప మెజారిటీ 3 ఓట్లతో 16 వ వార్డ్ ,45 ఓట్ల మెజారిటీతో 25 వ వార్డ్ లు ఓటమి**

**- గతములో ఎదో ఒక పార్టీ నుండి ఓటమిచెందిన వారిని ఆదరించారు.**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 ఫిబ్రవరి



మెదక్ మునిసిపాలిటీ లో మున్సిపల్ మోతం 31 వార్డులో పోలైనా మోత్థమ్ ఓట్లలో 170 ఓట్ల తేడాతో కాంగ్రెస్ 7వార్డులు "చె"జార్చుకున్నది. 3 ఓట్ల తేడాతో 17 వ వార్డ్ అభ్యర్థి గోధా వైష్ణవి, 6 ఓట్ల తేడాతో16 వవార్డు అభ్యర్థి గుండేటి శేఖర్, 14 ఓట్ల తేడాతో 26 వ వార్డ్ అభ్యర్థి కొర్వి రాములు, 19 ఓట్ల తేడాతో 12 వ వార్డ్ అభ్యర్థి పొట్లచెరువు ఇందిర, 40 ఓట్ల తేడాతో 27 వ వార్డ్ అభ్యర్థి అయితారం లలిత, 42 ఓట్ల తేడాతో 23 వ వార్డ్ అభ్యర్థి అవారి దుర్గవ్వ, 45 ఓట్ల తేడాతో 27 వ వార్డ్ అభ్యర్థి మైసాన్ బిన్ అబ్దుల్లాలు ఓటమి చెందారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికలలో ముఖ్య విషయము గమనిస్తే అన్నీ వార్డులలో గతములో ఎదో ఒక పార్టీనుండి పోటీ చేసి ఓటమి చెంధినా వారిని ఈ సారి ఓటర్లు అదారించారు.అలాగే ప్రజలకు నిత్యం అందుబాటూలో ఉన్నవా రిని కూడ మెజారిటీ కొంచెం తగ్గించి గెలిపించారు.

# కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 బిఎన్ఎస్ఎస్ అమలు

**- ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 ఫిబ్రవరి

మెదక్ మున్సిపాలిటీ పరిధిలోని వేస్లీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకున్న చర్యలను సమీక్షించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని, గుంపులుగా చేరడం, నినాదాలు చేయడం, బైక్ ర్యాలీలు నిర్వహించడం వంటి చర్యలు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలోని అన్ని మున్సిపల్ ప్రాంతాల్లో విజయోత్సవ ర్యాలీల నిర్వహణపై కూడా నిషేధం అమలులో ఉంటుందని తెలిపారు. అదేవిధంగా, జిల్లాలో పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉన్నందున అనుమతి లేకుండా విజయోత్సవ ర్యాలీలు, డీజేలు, సౌండ్ సిస్టమ్స్ వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదని పేర్కొన్నారు. ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వ్యాప్తి చెందుతున్న పుకార్లు, అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. తప్పుడు సమాచారాన్ని



సృష్టించడం, షేర్ చేయడం వంటి చర్యలపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజలంతా పోలీస్ శాఖకు సహకరించి శాంతిభద్రతలను పరిరక్షించడంలో భాగస్వాములు కావాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# చెట్లు లేనిదే మానవాళికి మనుగడ లేదు ప్రిన్సిపల్ వి విజయలక్ష్మి

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో శుక్రవారం రోజున "తల్లి చెట్టు " పూజా కార్యక్రమాన్ని ఎకోక్లబ్, వృక్ష శాస్త్రం విభాగ అధ్యాపకులు సుచరణ్ ఆధ్వర్యంలో, కళాశాల ప్రిన్సిపల్ వి.విజయలక్ష్మి అధ్యక్షతన "తల్లిచెట్టు"పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అందులో భాగంగా మన ప్రాంతంలోని పెద్ద వృక్షాలను సంరక్షించడం ద్వారా ఎన్నో జీవరాసులకు ఆవాసం గాను, మృత్తిక సంరక్షణ లోనూ, సకాలంలో వర్షాలు పడుటలోను తల్లి చెట్లు ఎంతగానో సహాయ పడతాయని తెలియజేశారు. కళాశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్‌తో చేసుకున్న ఒప్పందం ప్రకారం కళాశాలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ప్రిన్సిపాల్ తెలిపారు తదనంతరం అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థుల చేత పర్యావరణాన్ని పరిరక్షిస్తామని



ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం ప్రభాకర్ ఎన్ఎస్ఎస్ పిఓ పాక ధర్మపురి టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్ ఆదివిష్ణు డాక్టర్ కె.వి. బిక్షమయ్య మనోహర్ శ్రీనివాస్ కృష్ణ ప్రసాద్ మహేష్ జగన్నాథం భార్గవి దీపిక రమ్య రవీందర్ శంకర్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇండియాలో నెంబర్ వన్ తెలుగు రాష్ట్రాల్లో అత్యధిక ప్రజాదారణ పొందుతున్న జాతీయ మానవ హక్కుల కమిటీ

**- మంగపేటలో ప్రభుత్వ అధికారుల చేతుల మీదుగా ఎన్ హెచ్ ఆర్ సి అక్షరజ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ**

మంగపేట,ఫిబ్రవరి12 ,(తెలంగాణ పత్రిక ):

జాతీయ మానవ హక్కుల కమిటీ. జాతీయ కార్యదర్శి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్" మొగుళ్ల భద్రయ్య ఆదేశానుసారం మంగపేట మండల కేంద్రంలో ఎన్ హెచ్ ఆర్ సి మండల ఉపాధ్యక్షులు గుడిసేవ నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి స్టేట్ ఈసీ నెంబర్ కుంట ఏడుకొండలు ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ .తోట రవీందర్, డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ శ్రీనివాస్, ఎంపీడీవో ఆఫీస్,స్టాఫ్, బి క్షపతి,స్థానిక,పోలీస్ స్టేషన్ .సెకండ్ ,ఎస్సై సురేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం. డాక్టర్ నితిన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. ప్రధానోపాధ్యాయులు ఇన్చార్జి, ఎంఈఓ, పోదెం మేనక, ఆయా శాఖల అధికారుల, చేతుల మీదుగా, క్యాలెండర్ ఆవిష్కరించడం. జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఉపాధ్యక్షులు. గాదె శ్రీనివాస్, స్టేట్ ఈ సీ నెంబర్. కుంట ఏడుకొండలు, మాట్లాడుతూ, సమస్య ఎక్కడ ఉత్పన్నమైతే దానికి పరిష్కార దిశగా పోవాలంటే, ఈ విషయంలో మా, ఎన్ హెచ్ ఆర్ సి, టీం, ముందుంటుంది. బలమైన లీగల్ ప్రొసీజర్ ప్రోటోకాల్ అవినీతి సమాజ రహితం కోసం ఓ క్రమశిక్షణ సిస్టంతో మొగుళ్ళ భద్రయ్య టీం ముందు ఉంటుంది. మా టీం మన తెలుగు రాష్ట్రాలలోనే



కాకుండా దేశంలో అన్ని రాష్ట్రాల్లో కొనసాగుతుంది. అని అన్నారు. అదేవిధంగా ఇండియాలోనే నెంబర్ వన్ గా మన తెలుగు రాష్ట్రాల్లో, అత్యధిక ఆదరణ, పొందుతూ సమస్యల పరిష్కార దిశగా పోతుంది. మన జాతీయ మానవ హక్కుల కమిటీ. అని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కుల కమిటీ. మండల ఉపాధ్యక్షులు. గుడిసేవ నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, స్టేట్ ఈసీ నెంబర్. కుంట ఏడుకొండలు, అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు. గుగ్గిళ్ళ సురేష్ ,జాడి కృష్ణ ,కట్కోజు రవికుమార్, కెక్కం జగదీష్, మరియు ఆయా ప్రభుత్వ ఆఫీస్ ల సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# దోమకొండ లోఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు

కామారెడ్డి, ఫిబ్రవరి 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలంలోని సీతారాంపూర్ గ్రామంలో కేసు రెడ్డి వినీత్ రెడ్డి నూతన గృహప్రవేశం సందర్భంగా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ హాజరై అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ్ గోపాల్ రెడ్డి,నల్లపు శ్రీనివాస్ సిద్ధారెడ్డి, స్వామి, నర్సారెడ్డి, సుధాకర్, షమ్మీ రాములు, జీవన్ రెడ్డి,సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు

**- ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య**




వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక):

వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. కింది తరగతి విద్యార్థులకు విద్యాబోధన చేసి అలరించారు. ఉపాధ్యాయ వృత్తిపై విద్యార్థుల కు అవగాహన కల్పించడం కోసమే స్వయంపాలన దినోత్సవం నిర్వహించి నట్లు ఉపాధ్యాయులు తెలిపారు. ప్రధానోపాధ్యాయులుగా యశ్వంత్, కలెక్టర్ గా ఆర్పి లిప్సిక, ఆర్ జె డి ఏ గా అశ్విత, మండల విద్యాశాఖ అధికారిగా శ్రీలేఖ, డీఈవోగా రుచిత, ఉపాధ్యాయులుగా సుస్మిత, అక్షయ, పల్లవి, సాయి ప్రదీప్, విజ్ఞ సాయి, మరియు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట స్వామి, నరసింహారెడ్డి, చార్లీస్, జయసుధ,పద్మజ, అమూల్య, రాధిక తదితరు లు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో నివాళులర్పించిన నాయకులు




తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం నగరానికి చెందిన తొగరు రమేష్ ఇటీవల అకాల మరణం చెందారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని ఎఫ్ సిఐ గోదాం సమీపంలో ఉన్న ప్రైవేట్ ఫంక్షన్ హల్ లో దశదిన కర్మను కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాలమహానాడు సంఘం సీనియర్ నాయకులు గుంతేటి వీరభద్రయ్య,అసంఘం జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు, కొట్టే సుధాకర్ ల తో పాటుగా రిటైర్డ్ బ్యాంకు మేనేజర్ రామారావు, కరాటే వేణు కర్మకు హాజరయ్యారు. ఈసందర్భంగా మృతుని చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు.

## మహాత్మ పూలే విగ్రహ శంకు స్థాపన



మోతె ,ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక

మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహ శంకుస్థాపన కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది పల్లెల పరివర్తన సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దోసపాటి అనురాధ ఉప సర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డి లు మాట్లాడారు మహాత్మా జ్యోతి రావు పూలే చరిత్ర కారుడని పూలే చరిత్ర ను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని తెలిపారు అయన చేసిన సేవలు కొనియాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదని పూలే జీవితం బావి తరాలకు స్ఫూర్తి దాయకంగా తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో పల్లెల పరివర్తన సొసైటీ చైర్మన్ లక్ష్మణ్ పల్లెల వార్డు సభ్యులు వీరబాబు తరుణ్ నవీన్ యశోద మాదవి భద్రమ్మ రమేష్ కమిటీ సభ్యులు యల్ యన్ రాజు రాము తదితరులు పాల్గొన్నారు.

## మోతె పంచాయితీ కి పర్మినేట్ కార్యదర్శి ని నియమించాలి

మోతె , ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక



శుక్రవారం మండల కేంద్రంలో మోతె గ్రామానికి పర్మినెంట్ గ్రామ కార్యదర్శిని నియమించాలని కోరుతూ యంపిడిఓ ఆంజనేయులు కు వినతిపత్రం సమర్పించారు అనంతరం గ్రామ సర్పంచ్ దోసపాటి అనురాధ ఉప సర్పంచ్ బొక్క ఉపేందర్ రెడ్డిలు మాట్లాడారు మండల కేంద్రంలో నిరంతరం ప్రజల కు గ్రామ కార్యదర్శి అందుబాటులో ఉండాలని ఇంచార్జి కార్యదర్శితో ఇబ్బందులు పడుతున్నామని పూర్తి స్థాయిలో విధులు నిర్వంచే గ్రామ కార్యదర్శిని నియమించాలని గ్రామ పరిపాలనకు ఆటంకం లేకుండా చూడాలని యం పి డి ఓ ను కోరారు ఈ కార్యక్రమం లో గ్రామ వార్డ్ సభ్యులు వీరబాబు, తరుణ్ , నవీన్, రమేష్ , యశోద , భద్రమ్మ , తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## కామారెడ్డికౌంటింగ్ సెంటర్ వద్ద జర్నలిస్టుల ధర్నా ఆందోళన

కామారెడ్డి, ఫిబ్రవరి 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కనీస సౌకర్యాలు లేవని సమాచార సేకరణకు సమాచారం పంపడానికి ఏర్పాటు చేయలేదని శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో జర్నలిస్టు లు మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ కేంద్రం వద్దధర్నా నిర్వహించారు. అధికారుల వైఖరి పై వ్యతిరేకంగా నినాదాలు రిటర్నింగ్ ఆఫీసర్ రావాలని నినాదాలు పోలింగ్ నాడు కూడా కామారెడ్డి జిల్లాలో జర్నెట్లకు పాసులు ఇవ్వలేదని నినాదాలు కౌంటింగ్ సెంటర్ వద్ద కనీస సౌకర్యాలు లేవని నిరసన నినాదాలు డిపిఆర్ఓ వైఖరి పై నిరసనలు నినాదాలు కనీస సౌకర్యాలు ఎల్ఇడి సౌకర్యం సమాచార సేకరణకు సమాచారం పంపడానికి ఏలాంటి సౌకర్యాలు ఏర్పాట్లు చేయలేదని నిరసనలు వార్త సేకరణకు పంపడానికి ఏర్పాటు చేయలేదని నిరసనలు జర్నలిస్టులు నిరసన నినాదాలు కనీసం వాటర్ సౌకర్యం లేదని నిరసనలు అధికారుల పోలీసుల వైఖరిపై నిరసనలు నినాదాలు అన్ని కలిపి జర్నలిస్టుల యూనియన్లు కలిపి ధర్నా నిరసన తెలిపారు.

## బాన్సువాడ లో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణ పై అవగాహన కార్యక్రమం



కామారెడ్డి ,ఫిబ్రవరి 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ ఆదేశాల మేరకు, స్థానిక సరస్వతి శిశు మందిర కళాశాలలో రోడ్డు భద్రత, మాదకద్రవ్యాల నివారణపై శుక్రవారం విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ నాగిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సహాయక మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్లు కె. ఉదయ్ కుమార్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఏ ఎం వి ఐ మాట్లాడుతూప్రతి ఒక్క విద్యార్థి విధిగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలి. నిర్లక్ష్యం కారణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు ట్రాఫిక్ నిబంధనల పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి" అని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, ఆరోగ్యకర మైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. విద్యార్థులకు రోడ్డు భద్రత నియమావళిపై కరపత్రాలు పంపిణీ చేశారు.

## చొప్పదండి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కైవసం

– మేడిపల్లి సత్యం నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో చొప్పదండి మున్సిపాలిటీని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా బోయినపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీని ఆధరించి, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలిచిన చొప్పదండి పట్టణ ప్రజలకు మరియు రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. రాబోయే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం నాయకత్వంలో మండల ప్రజల అందరి సహకారంతో విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్,సర్పంచ్ లు నల్ల మోహన్, ఏనుగుల కనుకయ్య, ఉయ్యాలా శ్రీనివాస్, కౌడగాని వెంకటేష్, గంగాధర లక్ష్మన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డీ,మండల కాంగ్రెస్ నాయకులు మెరుపుల మహేష్, సంబ లక్ష్మిరాజ్యం, సత్యనారాయణ రెడ్డీ, ధర్మయ్య, సువిన్ యాదవ్, అమ్మిగల్ల గోపాల్, మంద వెంకటేష్, చంద్రగిరి వెంకటేష్, చంద్రయ్య, మునిందర్, జగిరి వెంకటేష్, నేరెళ్ల అంజయ్య, ధనుంజయ్, దిలీప్ రెడ్డీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆరాధ్య ఫెర్టిలైజర్, వినూత్న అగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమం

భీమారం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13

జగిత్యాల జిల్లా భీమారం మండలకేంద్రంలో ని ఆరాధ్య ఫెర్టిలైజర్,మరియు వినూత్న అగ్రోటెక్ సంస్థ ఆధ్వర్యంలో రైతు అవగాహన సదస్సు కార్యక్రమం విజయవంతం జరిగింది. ఈ కార్యక్రమంలో వినూత్న అగ్రోటెక్ సంస్థ జనరల్ మేనేజర్ పి.రాజిరెడ్డి మాట్లాడుతూ రైతులు కేవలం రసాయన ఎరువులు మరియు క్రిమి సంహారక మందులను విచ్చలవిడిగా వాడకుండా సేంద్రియ ఎరువులను వాడుకొని నేల ఆరోగ్యాన్ని పెంపొందించాలని, అవసరానికి మించి రసాయన ఎరువులు పిచికారి చేయవద్దని సూచించారు. ఉమ్మడి కరీంనగర్ ఆదిలాబాద్ మేనేజర్ కోట నరేష్ మాట్లాడుతూ రైతుల పంటల పరంగా ఉన్న సమస్యలను విశ్లేషించి సరైన పరిష్కారం సులభతరం చేసేందుకు వారా సంస్థ క్షేత్ర సిబ్బందికి శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని సిబ్బంది సేవలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. జగిత్యాల జిల్లా మేనేజర్ గుడిపెల్లి అనూక్ మాట్లాడుతూ రైతులు సంక్షేమం కొరకు సంస్థ గత 30 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తుందని , రైతులకు యోధ సేంద్రియ ఎరువులు, జీవ రసాయన మందులు, ట్రైకోడెర్మా వీరిడి, సూడోమోనాస్ లను కూడా సంస్థ అందిస్తుందని తెలియజేశారు. ఆరాధ్య ఫెర్టిలైజర్ రాకేష్ మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆరాధ్య



ఫెర్టిలైజర్ స్థాపించానని , రైతులకు సేవలు కొనసాగిస్తానని తెలియజేశారు. వినూత్న సంస్థ ఉత్పత్తులు వాడిన రైతులు కూడా కంపెనీ ఉత్పత్తులు పంటల్లో చాలా ప్రభావవంతంగా పనిచేస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. రైతులకు లక్కీ డ్రా నిర్వహించి బహుమతులు అందజేశారు. భీమారం సర్పంచ్ చెక్కపెల్లి సంజీవ్ ఉప సర్పంచ్ దామెర పరమేశ్ , కమ్మరిపేట సర్పంచ్ కోటగిరి లింగన్న ఉప సర్పంచ్ రాంరెడ్డి & గ్రామ రైతులు, మహిళలు, పెద్దలు. సంస్థ ప్రతినిధులు మహేందర్, భార్గవ్, నర్సయ్య, వంశీ, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షమే లేదనే తరుణంలో కొరకరాని కొయ్యగా మారనున్న ఓ వార్డు కౌన్సిలర్

– గెలిచిన కౌన్సిలర్లు వీరే

అశ్వారావుపేట ఆర్సి, ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక

అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయాన్ని నమోదు చేసినప్పటికీ, కొన్ని వార్డుల్లో ప్రత్యర్థి పార్టీల విజయం స్థానిక రాజకీయాల్లో కొత్త చర్చలకు దారితీసింది. మొత్తం 22 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యం సాధించినప్పటికీ, ఐదు వార్డులను ఇతర పార్టీలు మరియు స్వతంత్ర అభ్యర్థులు గెలుచుకోవడం రాజకీయంగా ఆసక్తికర పరిణామంగా మారింది. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందనే అంచనాలు వ్యక్తమైన నేపథ్యంలో, అనూహ్యంగా కొన్ని వార్డుల్లో ప్రత్యర్థులు విజయం సాధించడం పార్టీ శ్రేణులకు కొంత అసంతృప్తిని కలిగించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఒక వార్డులో గెలిచిన కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ విధానాలకు పూర్తిగా వ్యతిరేకంగా వ్యవహరించే అవకాశం ఉందని స్థానిక రాజకీయ వర్గాలు చర్చించుకుంటున్నాయి. రానున్న మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజా సమస్యలపై గట్టిగా స్పందిస్తూ అధికార పార్టీ నిర్ణయాలను ప్రశ్నించే నాయకుడిగా ఆయన ఎదిగే అవకాశముందని సమాచారం. ప్రతిపక్ష బలం తక్కువగా ఉన్న పరిస్థితుల్లో ఈ కౌన్సిలర్ పాత్ర మున్సిపల్ సమావేశాల్లో కీలకంగా మారే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అశ్వారావుపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలిచిన కౌన్సిలర్లు స్థానిక ఎన్నికల అధికారుల వెల్లడించిన వివరాల ప్రకారం గెలుపొందిన అభ్యర్థులు వీరే:1వ వార్డు దేరంగుల ప్రసాద్ (కాంగ్రెస్), 2వ వార్డు దగ్గు మల్ల




మౌనిక (కాంగ్రెస్), 3వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి విజయం, 4వ వార్డు కట్ట సింధుజ (కాంగ్రెస్), 5వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి విజయం, 6వ వార్డు జూపల్లి శశికళ (కాంగ్రెస్), 7వ వార్డు కొల్లి రవికిరణ్ (టీఆర్ఎస్), 8వ వార్డు రెహనా షేక్ (కాంగ్రెస్), 9వ వార్డు కారం కనకదుర్గ (కాంగ్రెస్), 10వ వార్డు నిండా హరిబాబు (కాంగ్రెస్), 11వ వార్డు నార్లపాటి మహేష్ బాబు (కాంగ్రెస్), 12వ వార్డు అట్టం రమ్య (కాంగ్రెస్), 13వ వార్డు జూపల్లి రమేష్ బాబు (కాంగ్రెస్), 14వ వార్డు భూక్య ఉదయ జ్యోతి (టీఆర్ఎస్), 15వ వార్డు మొర్ల రాజేశ్వరి (కాంగ్రెస్), 16వ వార్డు దండాబత్తుల ఆదిలక్ష్మి (కాంగ్రెస్), 17వ వార్డు గుంట గీతశ్రీ (బీజేపీ), 18వ వార్డు తిరుమలశెట్టి వెంకన్నబాబు (కాంగ్రెస్), 19వ వార్డు జినుగు రవీంద్ర కుమార్ (స్వతంత్ర), 20వ వార్డు నూర్జహాన్ (కాంగ్రెస్), 21వ వార్డు నార్లపాటి మౌనిక (స్వతంత్ర), 22వ వార్డు నార్లపాటి దివాకర్ (కాంగ్రెస్)

## ఏరియా లో మహిళలకు 6 వారాల జూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13

సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్) కొత్తగూడెం ఏరియా, సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎమ్మెస్ ఎం ఇ(సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ) సమన్వయంతో నిర్వహించిన 6 వారాల జూట్ బ్యాగ్ తయారీ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ శిక్షణ తరగతులు 29.12.2025 నుండి 13.02.2026 వరకు స్థానిక సి ఈ ఆర్ క్లబ్, రుద్రంపూర్‌లో జరిగాయి. ఈ శిక్షణా కాలంలో మహిళలకు వివిధ రకాల జూట్ బ్యాగుల తయారీ, డిజైనింగ్ మార్కెటింగ్ అంశాలపై నిపుణులచే శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళా అభ్యర్థులందరికీ ఎమ్మెస్ ఎం ఈ హైదరాబాద్ వారి తరపున జారీ చేసిన భాగస్వామ్య ధృవీకరణ పత్రాలను (సర్టిఫికెట్స్ ఆఫ్ పార్టిసిపేషన్ ), కొత్తగూడెం ఏరియా సేవా సమితి అధ్యక్షురాలు జి. మధురవాణి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జి. మధురవాణి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వాలంబన సాధించాలనే లక్ష్యంతో ఈ శిక్షణను ఏర్పాటు చేసినట్లు మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఇలాంటి నైపుణ్య శిక్షణలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అలాగే పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ కవర్లకు బదులుగా జూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహించడం మహిళలకు ఉపాధి కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. శిక్షణ పొందిన మహిళలు తయారు చేసిన వివిధ రకాల జూట్ బ్యాగుల ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ



కార్యక్రమంలో జి. మధురవాణి, సేవ అధ్యక్షురాలు, కొత్తగూడెం ఏరియా తో పాటుగా దినేష్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్, ఎం ఎస్ ఎం ఈ హైదరాబాద్, వి. రామిరెడ్డి, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్ డి ఎం), ఎస్బిఐ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పృథ్వీ రాజ్, పరిశ్రమల ప్రోత్సాహక అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, వరలక్ష్మి, శిక్షకురాలు, కిషోర్ ఎంటర్‌ప్రైజెస్, హైదరాబాద్, వై. అనిత, కార్యదర్శి, సేవా సమితి, కొత్తగూడెం ఏరియా, జి.వి. మోహన్ రావు, ఏజీఎం (పర్సనల్), కొత్తగూడెం ఏరియా, జి హరీష్, డీవై పిఏం , సిహెచ్ సాగర్, సేవా కో ఆర్డినేటర్ ఇతర అధికారులు , సిబ్బంది, శిక్షణ పొందిన మహిళా అభ్యర్థులు పాల్గొన్నారు.

## జోగులాంబ గద్వాల జిల్లా మున్సిపాలిటీలో రీకౌంటింగ్ తో కుట్ర జరుగుతుంది




– 4 సార్లు రీ కౌంటింగ్ చేయడం ఏమిటి..

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక 13/02/26

కౌంటింగ్ కేంద్రం దగ్గర బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి, ధర్నా చేసిన స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి డా. అంజనేయ గౌడ్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్ ఈరోజు గద్వాల జిల్లా కేంద్రంలోని గొనుపాడు చివరలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన మున్సిపాల్ ఎన్నికల కౌంటింగ్‌లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థులు 8,23వ వార్డులలో 4 సార్లు రీ కౌంటింగ్ నిర్వహిస్తున్నారని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులతో కలిసి,పోలింగ్ ఎదుట రోడ్డుపై బఠాయించి ధర్నా చేశారు..ఈ



సందర్భంగా అక్రమాలకు పాల్పడిన ఆర్వో గారిపై చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నినాదాల చేశారు. రీ కౌంటింగ్ తో ఎమ్మెల్యే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు..గెలిచిన బిఆర్ఎస్ అభ్యర్థులకు గెలిచినట్లు ధ్రువీకరణ పత్రం ఇవ్వకుండా పదేపదే రీకౌంటింగ్ జరపడం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు.కౌంటింగ్ సెంటర్లో బిఆర్ఎస్ అభ్యర్థులను తక్షణమే బయటికి పంపించకపోతే జిల్లా బందుకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
శనివారం,
ఫిబ్రవరి 14 2026
కరీంనగర్


# కామారెడ్డి జిల్లాలో మూడు మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోగా

- కామారెడ్డి మున్సిపాలిటీలో ఏ పార్టీకి మెజార్టీ రాక హంగ్ ఏర్పడింది

కామారెడ్డి, ఫిబ్రవరి 13,( తెలంగాణ పత్రికా జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాలో నాలుగు మున్సిపాలిటీలకు జరిగిన ఎన్నికలలో ఎల్లారెడ్డి, బిచ్కుంద, బాన్సువాడ, మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లను కైవసం చేసుకోగా కామారెడ్డి మున్సిపల్ పరిధిలోఅధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో ఉన్న వర్గ పోరు హంగ్ ఏర్పాటుకు దారి తీసింది. కాంగ్రెస్ పార్టీ వర్గ పోర్ బిజెపి పార్టీకి కలిసి వచ్చింది, కామారెడ్డి ఎమ్మెల్యేగా వెంకటరమణ రెడ్డి అన్ని తానే ప్రచారం చేశారు. ఆయన చేసిన ప్రచారం సామాన్యులను సైతం ఆలోచింపజేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ఏర్పడ్డ ఇప్పటివరకు, కామారెడ్డి పట్టణంలో బిజెపికి గట్టిపట్టుంది, అయితే సింగిల్ డిజిట్ కే పరిమితమైంది. గతంలో 8 సభ్యులు బిజెపి కౌన్సిలర్ గెలవగా, ప్రస్తుతం16కు చేరింది 20 సభ్యులు కౌన్సిలర్ గా గెలుస్తామనుకున్న బిజెపి 16 తో సరిపెట్టుకుంది, కాంగ్రెస్ పార్టీ బోల్తా పడింది. అధికార కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి మున్సిపాలిటీ కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్ నాయకులు భావించినప్పటికీ వర్గపోరు కొంపముంచింది. ఇటు బిజెపికి, అటు బిఆర్ఎస్ పార్టీకి లాభం చేకూర్చేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కృషి చేశారు. టిఆర్ఎస్ పార్టీకి 11 స్థానాలు దక్కాయి, 3 స్థానాలు స్వతంత్ర సభ్యులు గెలుపొందారు. కింగ్ మేకర్ గా భారత రాష్ట్ర సమితి ఏర్పడింది. బి ఆర్ఎస్ పార్టీ సపోర్ట్ లేకుండా కామారెడ్డి మున్సిపల్ ను కైవసం చేసుకోవడం ఈరుపాటిలకు వీలు కాదుబిఆర్ఎస్ సహాయం తప్పనిసరి కామారెడ్డి మున్సిపాలిటీ పై మొదటిసారిగా బిజెపి జెండా ఎగురుతుందాఏమైనా రాజకీయాలు జరుగుతాయా అనేది పలు అనుమానాలకు తావిస్తుందిబిజెపి నాయకత్వం, కాంగ్రెస్ నాయకత్వం, బిఆర్ఎస్ నాయకత్వం హోరా హోరి ప్రచారం నిర్వహించినప్పటికీ ఏ ఒక్కరికి పూర్తిస్థాయి మెజార్టీ లభించలేదు. కాంగ్రెస్, టీఆర్ఎస్ బలం తగ్గితే, బిజెపి బలం రెండింతలు పెరిగింది. కామారెడ్డి మున్సిపాలిటీ పై తొలిసారిగా బీజేపీ జెండా ఎగురుతుందా లేదా అవునని సంకేతాలు ఉన్నాయి కామారెడ్డి మున్సిపాలిటీలో బిజెపి ఆధ్వర్యంలో పలకవర్గం ఏర్పాట అయ్యే అవకాశాలు ఉన్నాయని మేధావులు చర్చించుకుంటున్నారు.

# బోధన్ మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఇండిపెండెండ్ అభ్యర్థి దివ్య సంతోష్

- గెలుపులో చిన్ననాటి స్నేహితులు.. వార్డు ప్రజలు..

తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. ఫిబ్రవరి 13..

నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం లోని 16వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి దివ్య సంతోష్ విజయం సాధించడం ఎంతో సంతోషంగా ఉందనివారి చిన్న నాటి స్నేహితులు ఆనందం వ్యక్తం చేసారు. ఎలాంటి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలకు మంచి చేయాలనే తపనతో రాజకీయ అరంగ్రేటం చేసిన నవ యువ వార్డు అభ్యర్థి శ్రీమతి మాద్దెల దివ్య సంతోష్ లు మంచి ప్రచారం చేసి ప్రజల మనసుని గెలిచారు. అందులో భాగంగా తమ స్నేహితులరాలు రాజకీయాల్లో పాల్గొంటుందని తెలిసుకొని వారి స్కూల్ మేట్స్ గంగారాం, పవన్, లక్ష్మణ్, ప్రవీణ్.చీ. పోశెట్టి, విజయ్, శంకర్, శేఖర్ సూరి, రవి ఇలా అందరు ఒకదగ్గరికి చేరుకొని తమవంతుగా ఉడతాభక్తి గా తమ స్నేహితుల కోసం తమవంతుగా ప్రచారం చేయడం జరిగింది. ఈరోజు వెలువడిన ఫలితలలో వారు విజయం సాధించడం పట్ల ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేసారు. అందులో బాగాంగ వారి వద్దకు వెళ్లి పూలమాల శాలువాలతో సన్మానం చేసి వారికి శుభాకాంక్షలు



తెలపడం జరిగింది. గంగారాం మాట్లాడుతూ, మా స్నేహితుడి విజయానికి కారణం అయినా ప్రతి ఒక్కరికి పేరు పేరు న కృతజ్ఞతలు తెలియజేశారు. చివరగా దివ్య సంతోష్ లు మాట్లాడుతూ మా విజయనికి కారణం అయినా 16 వ వార్డు ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు

# అంగరంగ వైభవంగా కనకదుర్గమ్మ జాతర

- అమ్మవారి దీవెనలతో సుఖ సంతోషాలతో జీవించాలి.
- నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ.

చిలుకూరు ఫిబ్రవరి 13:( తెలంగాణపత్రిక )

మండలం లోని బేతవోలు గ్రామంలో శుక్రవారం కనకదుర్గమ్మ జాతరను కనుల పండుగగా జరుపుకున్నారు. మూడు రోజులు పాటు సాగే ఈ పండుగ లో శుక్రవారం రోజు ప్రభలు కట్టి ఊరేగింపు నిర్వహించి బయలుదేరి అమ్మవారి గుడి దగ్గరకు వచ్చి మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు, అనంతరం గ్రామంలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శనలు సంస్కృతిక కార్యక్రమాలు ఎడ్ల పందాలు నిర్వహించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొని మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో జాతరను జరుపుకుంటున్న బేతవోలు గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందంటూ తరతరాల నుంచి ఆనవాయితీగా వస్తున్న కనకదుర్గమ్మ జాతర శివరాత్రికి ముందు జరుపుకుంటారని ఈ గ్రామ ప్రజలకు కనకదుర్గమ్మ వారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని పాడి పంటల్లోనూ గ్రామం సుభిక్షంగా ఉండేలా అమ్మవారు అనుగ్రహం ఉండాలని, బేతవోలు అంటే కమ్యూనిస్టు పార్టీకి కంచు కోటాని అన్నారు, సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాళ్లూరి భద్రయ్య చేసిన సేవలు మర్చిపోలేనివి అని బేతవోలు దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడినది కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు, వివిధ పార్టీల



ఆధ్వర్యంలో నిర్వహించిన కోలాట ప్రదర్శనలు డీజే ల పాటలు, డబ్బు చప్పుళ్ళు, వివిధ రకాల వేషాధారణలు వీక్షకులను ఆకట్టుకున్నాయి,ఈ జాతరలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చిలుకూరు ఎస్సై హనుమా నాయక్ ఆధ్వర్యంలో పోలీసుల బందోబస్తు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రేమిడాల రాజు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిల్లుట్ల కనకయ్య, నంద్యాల రామ్ రెడ్డి, ఎస్కే సాయి బల్లి, కాంపాటి వెంకటయ్య, చిలువేరు ఆంజనేయులు, గ్రామ శాఖ కార్యదర్శి తాళ్లూరి వెంకటయ్య, బెజవాడ వినోద్, కమిటీ నిర్వాహకులు రామారావు, పెద్ద మల్లయ్య, రాజేష్, మహమ్మద్, నాగేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేసిన146 మంది మందుబాబులకు ఒకరోజు జైలు శిక్ష జారిమానా

- ఎస్పీ ఎం రాజేష్ చంద్ర

కామారెడ్డి , ఫిబ్రవరి 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మద్యం తాగి డ్రైవ్ చేస్తే భవిష్యత్తే ప్రమాదం అని 146 మందికి కామారెడ్డి కోర్టు శిక్షలు, 13 మందికి ఒక రోజు జైలు శిక్ష! విధించినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీఎం రాజేష్ చంద్ర తెలిపారు. ఒక్క క్షణం అజాగ్రత్త.. జీవితాంతం విషాదం మిగులుస్తుందన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేస్తే జిల్లా కామారెడ్డి పోలీసుల కఠిన చర్యలు తీసుకుంటున్నారని, అయినప్పటికీ డ్రంక్ అండ్ డ్రైవ్ అత్యధికంగా నమోదవుతున్నాయని ఇకనుండి డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారికి జరిమానా జైలు శిక్ష భారీగా ఉంటుందని హెచ్చరించారు. ఒక్క తప్పు ఎన్నో ప్రాణాలకు ముప్పు కలిగిస్తుందని కనీస ఇంగిత జ్ఞానం లేకుండా ఎదుటి వారి ప్రాణాలను తీయడమే కాకుండా, తమ కుటుంబ సభ్యులు ఏమవుతారు అన్న ఆలోచన లేకుండా ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని అలాంటివారిని ఉపేక్షించే లేదని హెచ్చరించారు. కామారెడ్డి జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు కఠిన చర్యలు చేపడుతున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని, ఇలాంటి చర్యలను ఏ విధంగానూ సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన 146 మంది వాహనదారులకు కోర్టు శిక్షలు




విధించగా, వీరిలో 13 మందికి ఒక రోజు జైలు శిక్ష విధించబడింది మొత్తం రూ.2 లక్షలు- జరిమానా విధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,మాట్లాడుతూ,రోజూ మీరు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు మీ వారు చెప్పే 'జాగ్రత్తగా వెళ్లండి' అనే మాటలో, మీరు తిరిగి క్షేమంగా రావాలనే ఆరాటం దాగి ఉంది.కానీ రోడ్డు పై చేసే ఒక చిన్న అజాగ్రత్త ఆ ఎదురు చూపులను శాశ్వత విషాదంగా మార్చేస్తుంది.

# 'ఇంగ్లిష్ దినోత్సవం'గా సరోజినీనాయుడు జయంతి

సదాశివనగర్, ఫిబ్రవరి13(తెలంగాణ పత్రిక):

సదాశివనగర్ మండలం ఆదర్శ పాఠశాల యందు నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజినీ దేవి జన్మదినం సందర్భంగా ఇంగ్లీష్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా విద్యార్థులు చాలా చురుకుగా పాల్గొని వర్కింగ్ మోడల్స్ ను తయారు చేయడం జరిగింది.విద్యార్థులు తయారు చేసిన మోడల్స్ ను పాఠశాలలో ప్రదర్శించడం జరిగింది.మిగతా విద్యార్థులందరూ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు.గ్రామర్ కు సంబంధించిన అంశాలను నేర్చుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఒక స్కిట్ వేయడం జరిగింది.విలువల పట్ల విద్యార్థులు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# గిరిజన జాతి చరిత్రను కాపాడాలి

- గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్ నాయక్

మోతె , ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక



ఈ నెల 15 న బంజారా ఆత్మ గౌరవ ప్రతీక సద్గురు సేవాలాల్ మహా రాజ్ జయంతి వేడుకలు ప్రతి గ్రామంలో ప్రతి తాండలలో ఘనంగా నిర్వహించాలని గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి గుగులోతు లక్ష్మణ్ నాయక్ ఒక ప్రకటన తెలిపారు సేవా లాల్ మహా రాజ్ సందేశం ప్రతిగిరిజన బిడ్డలు ఆచరించాలని జాతి ఆచారాలు బంజారా కుటుంబాలకు గౌరవించుకోవాలని ప్రతి ఇంటి ముందు బోగ్ బండారు తో ఆచరించాలని తెలిపారు.

# చెరువులో పడి వ్యక్తి మృతి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని గాజులగట్టు గ్రామంలో ఓ వ్యక్తి చెరువులో పడి మృతి చెందినట్లు సమాచారం. వివరాలలో నికి వెళితే, కీర్తిశేషులు కంచ బీరయ్య రెండవ కుమారుడైన, కంచ సునీల్ తనకు ఉండబడిన గొర్రెలను మేపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ప్రతి రోజు లాగానే గొర్రెలను మేపుకుంటూ ఊరకుంట చెరువు సమీపంలో చేరగానే, నీటిలోనికి గొర్రెలు ప్రవేశించాయి. చేసేదేమీ లేక గొర్రెలను కడుగుతూ ప్రమాదవశాత్తు జారుకుంటూ.. ఊరకుంట లో ప్రోక్లైన్ తో తీసిన గొయ్యిలలో జారిపడి మృతి చెందినట్లు సమాచారం. కంచ సునీల్ కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. అకస్మాత్తుగా జరిగిన ఈ సంఘటనతో అతని తల్లి, భార్య, కుటుంబ సభ్యుల కన్నీటి రోదనలు మిన్నంటాయి. వారి కుటుంబ సభ్యుల రోదనలను చూసిన గ్రామస్తులు అందరూ మనసు చలించి కన్నీటి పర్యంతమయ్యారు. దానితో గాజుల గట్టు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# బామ్మర్దు లుదాడి చేయగా మనోవేదనకు గురైన బావ ఆత్మహత్య

కామారెడ్డి ,ఫిబ్రవరి 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇంటికి వచ్చిన బామ్మర్దులుదాడి చేయడంతో మనోవేదనకు గురైన బావ ఆత్మహత్య చేసుకున్నా సంఘటన కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం బండ రమేష్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సమస్యల కారణంగా బామ్మర్దులు బావ పై దాడి చేసి భార్యను పుట్టింటికి తీసుకెళ్లడంతో మానసికంగా కలత చెంది బావ ఆత్మహత్య చేసుకున్న ఘటన పాల్వంచ మండలం, బండ రామేశ్వర్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సుంకు ప్రవీణ్(30) అనే యువకుడు గురువారం రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కొడుకు ఇంకా బయటకు రావడం లేదని తల్లి అతని ఇంటి తలుపులు తట్టి పిలువగా ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో తలుపులు తెరిచి చూడగా ఉరివేసుకొని ఉండడంతో ఆమె బోరున విలపించింది. గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మృతుని కుటుంబ సమస్యలను చక్క దిద్దడం కోసం వచ్చిన బామ్మర్దులు అతనిపై దాడి చేశారు. అంతటితో ఆగకుండా భార్యను కూడా తమ వెంట తీసుకెళ్లారు. దీంతో తీవ్ర మనోవేదన గురై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మాచారెడ్డి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి జిల్లా జనరల్ హాస్పిటల్ కు తరలించారు.

# అయిజ మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేసిన సందర్భంగా



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)13/02/26

బీఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన అభ్యర్థులను సన్మానించి& అభినందించిన ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి ఆలంపూర్ శాసనసభ్యులు శ్రీ విజయుడు జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజక వర్గం అయిజ మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున మెజార్టీతో గెలిచిన కౌన్సిలర్ అభ్యర్థులు ఎమ్మెల్సీ శ్రీ చల్లా వెంకట్రామిరెడ్డి గారిని, ఎమ్మెల్యే శ్రీ విజయుడు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఎమ్మెల్సీ ఎమ్మెల్యే గెలిచిన అభ్యర్థులను కాలువతో సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజాన్

## కౌన్సిలర్ గా మెజారిటీతో గెలిచిన కనకరాజు

- వార్డు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు చేస్తా.

దుబ్బాక, ఫిబ్రవరి13(తెలంగాణ పత్రిక):



దుబ్బాకలో జరిగిన మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నికల్లో భాగంగా శుక్రవారం ఎన్నికల ఫలితాలు వెలువడినవి. ఈ ఫలితాలలో చెల్లాపూర్ 2వ వార్డు బీజేపీ కౌన్సిలర్ గా గంభీర్ పూర్ కనకరాజు, ప్రత్యర్థి అయిన గంభీర్ పూర్ నర్సింలు పై 369 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లప్పుడూ అందుబాటు లో ఉండి, వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## భిక్కనూరు క్రీడాకారుల ఘనత రాష్ట్ర స్థాయికి ఎంపిక



భిక్కనూరు ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

భిక్కనూరు మండల కేంద్రానికి చెందిన క్రీడాకారులు సీఎం కప్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో భిక్కనూరు గ్రామ క్రీడాకారులు ప్రతిభ చాటారు. గ్రామానికి చెందిన దేవుని భరత్ రాజ్, సాయి రోహిత్, నిరీక్షణ,నందిని, స్పందన, శ్రీనిధి తమ తమ విభాగాల్లో అద్భుత ప్రదర్శన చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం విశేషం.జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ పోటీల్లో వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు. కఠినమైన పోటీ మధ్య భిక్కనూరు క్రీడాకారులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించారు. ముఖ్యంగా పరుగుల పోటీ లో తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలైన భరత్, సాయి రోహిత్ బాలుర విభాగంలో రాణించగా, నిరీక్షణ, నందిని, స్పందన, శ్రీనిధి బాలికల విభాగంలో ప్రతిభ కనబరిచారు. వారి కృషి, పట్టుదల ఫలితంగా రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అర్హత సాధించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, క్రీడా ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు క్రీడాకారులను అభినందించారు. "గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎదగడం గర్వకారణం. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో కూడా రాణించాలని ఆశిస్తున్నాం" అని వారు పేర్కొన్నారు.

## దోమకొండలో వైభవంగా సాయిబాబా వార్షికోత్సవం

కామారెడ్డి, ఫిబ్రవరి 13, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ 31 వ వార్షికోత్సవం ఉత్సవాలు గురువారం నుండి శుక్రవారం వరకు రెండు రోజులపాటు రంగ రంగ వైభవంగా ఆలయ కమిటీ ప్రతినిధులు ఆలయ ప్రదాత పాస్కంటి బాలయ్య దంపతులు నిర్వహించారు. శుక్రవారం బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులు యజ్ఞలు కాల్చారు. మధ్యాహ్నం ఆలయ ఆవరణలో భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐరన్ నరసయ్య ఉపసర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ వార్డు సభ్యులు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మండల కాంగ్రెస్ నాయకులు అనంతరెడ్డి నాయకులతో పాటు వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు చిన్నలు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సాయంత్రం ప్రత్యేకంగా రంగురంగుల విద్యుత్ దీపాలు ,పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనం పై బాబా విగ్రహాన్ని ఉంచి గ్రామం లోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ఈ ఊరేగింపులో గ్రామంలోని పెద్దలు మహిళలు పిల్లలు భక్తులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి, సదాశివపేటలో కాంగ్రెస్ హవా

-మొదటిపేజీ తరువాయి

సదాశివపేటలో మొత్తం 26 వార్డుల్లో కాంగ్రెస్ 16, బీఆర్ఎస్ 8 వార్డుల్లో విజయం సాధించింది. బీజేపీ, ఇండిపెండెంట్ అభ్యర్థులు ఒక్కో స్థానం దక్కించుకున్నారు.ఈ విజయంపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సంతోషం వ్యక్తం చేస్తూ ప్రకటన విడుదల చేశారు. సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఘనమైన విజయాన్ని అందించిన ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 'పార్టీ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు శ్రమించిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు పేరు పేరునా కృతజ్ఞతలు' అని పేర్కొన్నారు. అలాగే 'నేను ఇచ్చిన హామీ మేరకు సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాను' అని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి సహకారంతో ఈ రెండు మున్సిపాలిటీలను సమగ్రంగా అభివృద్ధి చేస్తానని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ హామీ ఇచ్చారు. కాగా.. ఈ రెండు మున్సిపాలిటీల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటా ప్రచారం చేసి అభ్యర్థుల విజయానికి కీలక పాత్ర పోషించారు. బీఆర్ఎస్ నేతలు విస్తృతంగా ప్రచారం చేసినప్పటికీ కాంగ్రెస్ పైచేయి సాధించింది.

## కోదాడ మున్సిపాలిటీలో మొత్తం 35 వార్డులు ఉండగా వీటిలో మూడు వార్డులు ఏకగ్రీవమయ్యాయి

కోదాడ,ఫిబ్రవరి13 (తెలంగాణ పత్రిక)

మొత్తం 35 వార్డులలో కాంగ్రెస్ 26, బీఆర్ఎస్ 3, స్వతంత్ర అభ్యర్థులు 6 గెలుపొందాయి.కోదాడ మున్సిపాలిటీలో 30 వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి కారింగుల ఉమా అంజన్ గౌడ్ 1238 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. గెలుపొందిన వారి వివరాలు 1 వ వార్డు సామినేని రజిని నరేష్ (కాంగ్రెస్), 2 వ వార్డు రాయపుడి కాటంరాజు (కాంగ్రెస్), 3 వ వార్డు వంగూరి గోపి (కాంగ్రెస్), 4 వ వార్డు సుల్తాని సుజాత రాంబాబు (కాంగ్రెస్), 5 వ వార్డు కందుల చంద్రశేఖర్ (బీఆర్ఎస్), 6 వ వార్డు తుమ్మల నాగేంద్రమ్మ కన్నయ్య (కాంగ్రెస్) , 7 వ వార్డు మాలోతు చైతన్య నాయక్ (కాంగ్రెస్), 8 వ వార్డు రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్ (కాంగ్రెస్), 9 వ వార్డుచీమ నరేష్ (బీఆర్ఎస్), 10 వ వార్డు మామిడి రామారావు (బీఆర్ఎస్), 11 వ వార్డు దేవరపల్లి మల్లేశ్వరి (ఏకగ్రీవం కాంగ్రెస్), 12 వ వార్డు గుండపనేని పద్మావతి నాగేశ్వరరావు (కాంగ్రెస్), 13 వ వార్డు మోడం గురువమ్మ సైదబాబు (కాంగ్రెస్), 14 వ వార్డు కందుల కోటేశ్వరరావు (కాంగ్రెస్), 16 వ వార్డు మహమ్మద్ ఖాజాఎజాసుద్దీన్ (కాంగ్రెస్), 17 వ వార్డు యలమందల నరసయ్య (కాంగ్రెస్), 18వ వార్డ్ కర్రీ సుబ్బారావు (స్వతంత్ర), 19 వ వార్డు కోటిరెడ్డి (కాంగ్రెస్), 20 వ వార్డు జిల్లేపల్లి నాగేశ్వరరావు (స్వతంత్ర), 21 వ వార్డు కట్టేబోయిన జ్యోతి (కాంగ్రెస్ ఏకగ్రీవం) , 22 వ వార్డు తూనం కృష్ణ (కాంగ్రెస్), 24 వ వార్డు చలపాటి శివ కృష్ణ (కాంగ్రెస్), 25 వ వార్డు సయ్యద్ బాబా తబుసం (స్వతంత్రం), 26 వ వార్డు షేక్ నేహా నాజ్ (కాంగ్రెస్) , 27 వ వార్డు షేక్ షాబుద్దీన్ (కాంగ్రెస్), 28 వ వార్డు తోట జ్యోతి శ్రీను (కాంగ్రెస్), 29 వ వార్డు పందిబోటి స్వప్న వెంకటేష్ (స్వతంత్ర), 30 వ వార్డు కారింగుల ఉమ అంజన్ గౌడ్ (కాంగ్రెస్), 31 వ వార్డు ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు (కాంగ్రెస్ ఏకగ్రీవం) , 32 వ వార్డు పాశం శ్రీనివాస్ రావు (కాంగ్రెస్) , 33 వ వార్డు పగిడిపల్లి యేసు పాదం (కాంగ్రెస్), 34 వ వార్డు గంధం పాండు (స్వతంత్రం), 35 వ వార్డు పార సత్యవతి సీతయ్య (కాంగ్రెస్)

## నర్సంపేట లో హస్తం హవ 21వార్డులు గెలుపు చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్న కాంగ్రెస్

- మున్సిపాలిటీ చైర్మన్గా పెండెం శ్రీలక్ష్మీ రామానంద్
- ఎన్నికల ప్రచారంలోనే ప్రకటించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక



నర్సంపేట మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం సృష్టించింది మొత్తం 30 వార్డులకు గాను ఏకంగా 21 వార్డులను కైవాసం చేసుకుని చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంది. చైర్మన్గా పెండెం శ్రీలక్ష్మి రామానంద్. ఎన్నికల ప్రచారంలోనే ప్రకటించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి... మిగిలిన స్థానాల్లో బిఆర్ ఎస్ పార్టీ కి 6 ,బిజెపి పార్టీ కి 01, సిపిఎం పార్టీకి 01 ,ఇండిపెండెంట్ 01,గెలుచుకున్నారు. వార్డుల వారీగా నర్సంపేట మున్సిపాలిటీలో ఫలితాల వివరాలు. 01.వార్డు.. కొత్తకొండ మేఘన (కాంగ్రెస్), 02 వార్డు.. కొంపల్లి వీణ (కాంగ్రెస్), 03 వార్డు.. ముత్తినేని వెంకన్న (కాంగ్రెస్), 04 వార్డు.. బీరం భరత్ రెడ్డి (కాంగ్రెస్), 05 వార్డు.. పొన్నాల మనిషా (కాంగ్రెస్), 06 వార్డు.. పొన్నాల నరసింహారెడ్డి (కాంగ్రెస్), 07వార్డు... గంధం నరేందర్ (కాంగ్రెస్) , 08వార్డు.. దొంగల రజిత (ఇండిపెండెంట్), 09 వార్డు.. రాయిడి కీర్తి రెడ్డి (బీఆర్ఎస్), 10 వార్డు.. హనుమకొండ శ్రీధర్ (సిపిఎం) , 11 వార్డు.. చీకటి స్వరూప (కాంగ్రెస్), 12 వార్డు.. ఇస్లావత్ రామ గోపి (కాంగ్రెస్), 13 వార్డు.. భూక్య మాత్రు రాథోడ్ (కాంగ్రెస్) , 14 వార్డు.. బూస శిరీష (బిఆర్ఎస్), 15 వార్డు.. ఏపూరి శ్రీనివాస్ రెడ్డి (కాంగ్రెస్), 16 వార్డు... బానోతు నవీన్ నాయక్ (బిఆర్ఎస్), 17వార్డు.. అయూబ్ ఖాన్ (కాంగ్రెస్), 18 వార్డు..దొమ్మాటి రమ్య (బీఆర్ఎస్), 19 వార్డు.. ఎలకంటి విజయ్ కుమార్ (కాంగ్రెస్) ,20 వార్డు.. శ్రీ రామోజీ రోజారాణి (కాంగ్రెస్), 21 వార్డు.. శివరాత్రి స్వామి (బిఆర్ఎస్), 22 వార్డు.. బాణాల ప్రసన్న (కాంగ్రెస్), 23 వార్డు.. వేల్పుల శ్రీలత (కాంగ్రెస్), 24 వార్డు.. బత్తిని రాజేందర్ (కాంగ్రెస్), 25 వార్డు.. పెండం శ్రీలక్ష్మి (కాంగ్రెస్) , 26 వార్డు.. మండల శ్రీదేవి (బిఆర్ఎస్), 27 వార్డు..ములకల వినోద (కాంగ్రెస్), 28. వార్డు.. జూలూరి రోజా రాణి (బిజెపి) , 29.వార్డు.. వేముల సంధ్య గౌడ్ (కాంగ్రెస్), 30 వార్డు..మాదాసి రవి(కాంగ్రేస్)

## ప్రజల ఆశీర్వాదాలే నా విజయానికి కారణం మిండా హరిబాబు

అశ్వరావుపేట ఆర్ సి, ఫిబ్రవరి 13, తెలంగాణ పత్రిక.



ఆస్వరావుపేట మున్సిపల్ ఎన్నికల్లో 10వ వార్డు అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున మిండా హరి బాబు గారు ప్రత్యర్థులపై 300+కి పైగా మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఈ విజయోత్సవ సందర్భంలో తనకు మద్దతు ఇచ్చిన ప్రతి ఓటరికి, ప్రతి వార్డు సభ్యుడికి, తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసం ఉంచి ఓటు వేసిన ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం తనది మాత్రమే కాకుండా, తనను నమ్మిన ప్రతి ఒక్కరి విజయమని పేర్కొన్నారు. తనను ఎన్నుకున్న 10వ వార్డు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. వార్డులో ఎవరికైనా ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన మొదటి ప్రాధాన్యత అని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నానని, వార్డు అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం నిజాయితీగా మరియు నిబద్ధతతో పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ విజయం ద్వారా ప్రజలకు సేవ చేయడానికి మరింత బాధ్యతతో ముందుకు సాగుతానని తెలిపారు. మిగిలిన వార్డు కౌన్సిలర్ మెంబెర్స్ అందిరికీ అభినందనలు తెలియచేశారు.

# మెదక్ జిల్లా పురపోరు ప్రశాంతం

- రామాయంపేట మునిసిపాలిటీ కాంగ్రెస్ ఖాతలోకి
- తుఫ్రాన్ మునిసిపాలిటీ కైవసం చేసుకోనున్న బిఆర్ఎస్
- మెదక్, నర్సాపూర్ లో కీలకం కానున్న దీజీపీ కౌన్సిలర్లు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 ఫిబ్రవరి



మెదక్ జిల్లా లోని 4 మున్సిపాలిటీ లు మెదక్ తుప్రాన్ నర్సాపూర్ రామాయంపేటలకు 11 వ తేడిన జరిగిన ఎన్నికల పలితలకోరకు అయ మున్సిపాలిటీ పరిదిలో నే కౌంటింగ్ పలితల కోసం చూసే ఎదురుచూపులకు ఈ రోజు తెర పడింధి.రామాయంపేట మునిసిపాలిటీ లో 12 వార్డ్లకు గాను కాంగ్రెస్ 8 వార్డ్ లు బిఆర్ఎస్ 3 వార్డ్ లు 1వార్డ్ బిజెపి గెలుచుకోగ రామాయంపేట మునిసిపాలిటీ కాంగ్రెస్ ఖాతలోకి వెల్లనున్నది.తుప్రాన్ మునిసిపాలిటీ లో 16 వార్డ్లకు గాను కాంగ్రెస్ 4 వార్డ్ లు బిఆర్ఎస్ 10 వార్డ్ లు 2 వార్డ్ లు బిజెపి గెలుచుకోగ తుప్రాన్ మునిసిపాలిటీ బిఆర్ఎస్ కైవసం చేసుకోనున్నది.ఇక మెదక్ మునిసిపాలిటీ లో 32 వార్డ్లకు గాను కాంగ్రెస్ 14 వార్డ్ లు బిఆర్ఎస్ 15 వార్డ్ లు 2 వార్డ్ లు బిజెపి 1వార్డ్ బిఎస్పి గెలుచుకోగ నర్సాపూర్ మునిసిపాలిటీ లో 15 వార్డ్లకు గాను కాంగ్రెస్ 6 వార్డ్ లు బిఆర్ఎస్ 5 వార్డ్ లు 4 వార్డ్ లు బిజెపి గెలుచుకోగ రెండు మునిసిపాలిటీ లో బిజెపి కౌన్సిలర్లు కీలకం కానున్నారు.అన్నీ మునిసిపాలిటీ లో అన్నీ పార్టీల నుండి గెలిచిన అభ్యర్థులు 'క్యాంప్' లకు వెల్లినట్టు తెలుస్తుంది.

## ఏడుపాయల జాతర భక్తులకు అసౌకర్యకం కలుగకుండా చర్యకు చేపట్టాలి

- పెండింగ్ పనులు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 13 ఫిబ్రవరి



భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు చేపట్టాలని, ఏడుపాయల జాతర పెండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఏడుపాయల జాతర ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భక్తులకు అసౌకర్య కలవకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్, త్రాగునీరు, పార్కింగ్ సంస్కృతిక కార్యక్రమాలు, దర్శన ఏర్పాట్లు , ఇతర పెండింగ్లో ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సంవత్సరం జాతరకు దాదాపు పది లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి జాతరను ప్రశాంతంగా ముగించాలన్నారు. అన్ని శాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వీరేశం, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# సి.బి.ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీల భద్రత పై అవగాహన

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఫిబ్రవరి 13 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రంలో నీ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో 2 కే రన్ కార్యక్రమాన్ని శుక్రవారం మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుండి హనుమాన్ చౌరస్తా వరకు హైస్కూల్ విద్యార్థుల చేత బ్యాంకు సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద వారు మాట్లాడారు. బ్యాంకు యొక్క ఉద్దేశాలు డిజిటల్ లావాదేవీలు భద్రత ప్రమాణాలు జరుగుతున్న సైబర్ మోసాలు డిజిటల్ అరెస్టులు మాన్యువల్ వంటి ఆర్థిక నేరాల నివారణపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య భాగంగా అదనంగా కేవైసీ, రీ కేవైసీ, ప్రక్రియల ప్రాముఖ్యత ఖాతాదారులు తమ వ్యక్తిగత బ్యాంకు వివరాలను సకాలంలో సమీకరించుకోవలసిన అవసరం అనధికారిక వ్యక్తులతో ఓటిపి, పిన్ పాస్వర్డ్ వంటి గోప్య సమాచారం పంచు కోరాదని విషయాలపై విస్తృతంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబిఐ బ్యాంక్ మేనేజర్ టిజీబి బ్యాంకు మేనేజర్ ఆర్థిక సాక్షరత ప్రాధాన్యతను



వివరించారు. సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు నాగేందర్ శ్రీనివాస్ సుధాకర్ బ్యాంక్ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాత్రివేళలో అనుమానస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి

– గీసుకొండ సి ఐ విశ్వేశ్వర్

పరకాల /గీసుకొండ/ ఫిబ్రవరి 13 తెలంగాణ పత్రిక

గత కొన్ని రోజులుగా పరిసర ప్రాంతాలలో వరుస దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు తమ ఇళ్లను, దుకాణాలను తప్పనిసరిగా తాళం వేసి వెళ్లాలని, నగదు, బంగారం వంటి విలువైన వస్తువులను సురక్షితంగా ఉంచుకోవాలి. రాత్రి వేళల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి. రానున్న వేసవి సెలవుల సమయంలో ఇళ్లను మూసి స్వగ్రామాలకు లేదా ఇతర ప్రాంతాలకు వెళ్లే వారు తమ ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని. ఇంట్లో ఎవరూ లేకపోయినా అప్పుడప్పుడు పొరుగువారు లేదా పరిచయస్తుల ద్వారా ఇంటివైపు చూసుకునేలా ఏర్పాట్లు చేసుకోవాలి. సెలవులకు ఇతర గ్రామలకి వెళ్లే ముందు సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. ఇంటి తాళాలను అందరికీ తెలిసే విధంగా దాచకుండా జాగ్రత్తగా ఉంచాలి. అందరూ తమ ఇళ్లకు సి సి కెమెరాలు ఏర్పాటుచేసుకోవాలి. ప్రజల భద్రత సర్ప్రైజ్ వాహన తనిఖీలు నిర్వహించి అనుమానాస్పద వాహనాలు వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగినది. మీ



భద్రతే మా బాధ్యత. విశ్వేశ్వర్ గీసుగొండ ఇన్స్పెక్టర్

# మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠం కాంగ్రెస్ కైవసం

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 13,(తెలంగాణ పత్రిక )

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ 44 డివిజన్ల లో విజయం సాధించింది. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) 8, బిజెపి 5,ఫార్వార్డ్ బ్లాక్ పార్టీ 2,డివిజన్ లలో గెలుపొందగా జనసేన పార్టీ ఒక స్థానం గెలుపొందింది. కొన్ని డివిజన్ ల ఓట్ల లెక్కింపులో ఉత్కంట నెలకొంది. 57 వ డివిజన్ ఓట్ల లెక్కింపులో మొదటగా కాంగ్రెస్ అభ్యర్థి కి 5 ఓట్ల మెజార్టీ రాగ, బీజేపీ అభ్యర్థి రీ కౌంటింగ్ చేయించారు. తిరిగి కాంగ్రెస్ అభ్యర్థి మరోమారు రీ కౌంటింగ్ కు వెళ్లారు. దీంతో బీజేపీ అభ్యర్థి గాజుల ముఖేష్ గౌడ్ కు 12 ఓట్లు అధిక్యం రావడం తో ఎన్నికల అధికారి బీజేపీ అభ్యర్థి గెలుపొందినట్లు ప్రకటించారు. 56 వ డివిజన్ లో బీజేపీ అభ్యర్థి వెంగల కొమురయ్య పై కాంగ్రెస్ అభ్యర్థి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నల్ల శంకర్ 68 ఓట్ల తో విజయం సాధించారు. ఈ క్రింది డివిజన్ లో విజయం సాధించిన విజేతలు. ఒకటవ డివిజన్ లో శ్రీపతి కవిత శ్రీనివాస్ – (కాంగ్రెస్),రెండవ డివిజన్ పుట్ట యశోద – (కాంగ్రెస్),మూడవ డివిజన్ పత్తి ప్రకృతి వెంకటేష్ – (కాంగ్రెస్), నాల్గవ డివిజన్ గుమ్మడి శ్రీనివాస్ – (బిఆర్ఎస్), ఐదవ డివిజన్ తోటపెల్లి రాజేశ్వరి – (బిజెపి), ఆరవ డివిజన్ వనపర్తి కేత – (బిజెపి)7 వ డివిజన్ ఎల్పుల రవీందర్ – (కాంగ్రెస్), 8 వ డివిజన్ మేకల రమేష్– (ఏ.ఐ.ఎఫ్.బి), 9 వ డివిజన్ సూరిమిళ్ల సౌమ్య (కాంగ్రెస్),10 వ డివిజన్ రాచకొండ గోపాల్ రావు – (కాంగ్రెస్),11వ డివిజన్ హరికృష్ణ – (కాంగ్రెస్), 12 వ డివిజన్ కస్తూరి నాగరాజు – (బీజేపీ), 13 వ డివిజన్ వానరసి నమ్మయ్యా – (బిఆర్ఎస్), 14వ డివిజన్ తూముల నరేష్ – (కాంగ్రెస్), 15వ డివిజన్ చింతపండు శ్రీనివాస్ – (కాంగ్రెస్), 16వ డివిజన్ బియ్యల త్రివేణి – (కాంగ్రెస్), 17 వ డివిజన్ లాగిశెట్టి రాజయ్యా – (కాంగ్రెస్), 18వ డివిజన్ రచమళ్ళ కమల – (కాంగ్రెస్), 19 వ డివిజన్ అభ్యర్థి వరలక్ష్మి – (కాంగ్రెస్), 20 వ డివిజన్ జి. వెంకటేశ్వర్లు – (కాంగ్రెస్), 21వ డివిజన్ జోగుల సదానందం – (కాంగ్రెస్), 22 వ రోజా కంకణాల డివిజన్ – (కాంగ్రెస్), 23 వ డివిజన్ కర్రు శంకర్ – (బిఆర్ఎస్), 24 వ డివిజన్ బొడ్డు స్వప్న తిరుపతి – (కాంగ్రెస్), 25 వ డివిజన్ తోట రజిత – (కాంగ్రెస్), 26 వ డివిజన్ ఇరగదింట్ల రవి – ( ఏ.ఐ.ఎఫ్.బి) సింహం, 27 వ డివిజన్ కొండ్రా రాజేశ్వరి (కాంగ్రెస్), 28 వ డివిజన్ రాజ్ కుమార్ – (బిఆర్ఎస్), 29 వ డివిజన్ బండారి సుధాకర్ – (కాంగ్రెస్), 30 వ డివిజన్ కర్రే శ్రీనివాస్ – (కాంగ్రెస్), 31వ డివిజన్ తాళ్ల సంపత్ – (కాంగ్రెస్), 32 వ డివిజన్ ధరణి మధుకర్ – (కాంగ్రెస్), 33 వ డివిజన్ కుమార స్వామి – (కాంగ్రెస్), 34 వ డివిజన్ అగ్గు సాగర్ – (జనసేన) 35 వ డివిజన్ మర్రి శ్రీలత మొగిలి – (కాంగ్రెస్), 36 వ డివిజన్ ఆగల్ డ్యూటీ రాణి రాజు – (కాంగ్రెస్), 37 వ డివిజన్ ఖాళీద్ – (కాంగ్రెస్), 38 వ డివిజన్ పూదరి తిరుపతి విజయరాణి – (కాంగ్రెస్), 39 వ డివిజన్ పూదరి ప్రభాకర్ సునీత – (కాంగ్రెస్), 40 వ డివిజన్ అది శశికళ – (కాంగ్రెస్), 41వ డివిజన్ షేర్ శ్రీలక్ష్మి – (కాంగ్రెస్), 42 వ డివిజన్ – చిందం సత్యవతి, 43 వ డివిజన్ చిలువేరు జ్యోతి – (కాంగ్రెస్), 44 వ డివిజన్ కిషన్ – (కాంగ్రెస్), 45 వ డివిజన్ దోమల సునీత – (బిఆర్ఎస్), 46 వ డివిజన్ పెంట రజిత – (కాంగ్రెస్), 47వ డివిజన్ కలువల వెంకట సాయి కృష్ణ – (బిఆర్ఎస్), 48 వ డివిజన్ వేముల పల్లి లక్ష్మి దుర్గ – (కాంగ్రెస్), 49 వ డివిజన్ అబ్దుల్ సత్తార్ – (బిఆర్ఎస్), 50 వ డివిజన్ పెట్టం స్వరూప – (బిఆర్ఎస్), 51 వ డివిజన్ నీలి స్వప్న – (కాంగ్రెస్), 52 వ డివిజన్ సరస్వతి – (కాంగ్రెస్), 53 వ డివిజన్ నూర్ జాన్ బేగం – (కాంగ్రెస్), 54 వ డివిజన్ సల్ల రమ్య మహేష్ (కాంగ్రెస్), 55 వ డివిజన్ గాండ్ల సత్తెమ్మ – (కాంగ్రెస్), 56 వ డివిజన్ నల్ల శంకర్ – (కాంగ్రెస్), 57 వ డివిజన్ గాజుల ముకేష్ గౌడ్ – (బిజెపి), 58 వ డివిజన్ బోట్ల అనిత – (బీజేపీ), 59వ డివిజన్ సత్యనారాయణ – (కాంగ్రెస్), 60వ డివిజన్ అఫ్రిన్ సుల్తానా గౌస్ – (కాంగ్రెస్).

# డివిజన్ వారిగా గెలుపొందిన అభ్యర్థులు

– మున్సిపాల్ కార్పొరేషన్ మేయర్ పీఠం బీజేపీ కైవసం

కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి13(తెలంగాణ పత్రిక)

కరీంనగర్ మున్సిపాలిటీలో మొత్తం 66 వార్డులు ఉండగా మొత్తం 66 వార్డులలో బీజేపీ 32, కాంగ్రెస్ 13, బీఆర్ఎస్ 8,ఎం ఐఎం 4, ఫార్వర్డ్ బ్లాక్ 2,స్వతంత్ర అభ్యర్థులు 7 గెలుపుపొందారు వార్డు 1: బారి అపర్ణ బీజేపి, వార్డు 2: కొలగాని శ్రీనివాస్ బీజేపి, వార్డు 3: సాధినేణి లావణ్య బీజేపి, వార్డు 4: బూపతి రవీంధర్ బీజేపి, వార్డు 5: గాదె రూప బీఆర్ఎస్, వార్డు 6: మేకల వెంకటేష్ బీజేపి, వార్డు 7: ఆకుల నందిని ఇండిపెండెంట్, వార్డు 8: కాలువ మల్లేషం బీఆర్ఎస్, వార్డు 9: పాడిశెట్టి వసంతలక్ష్మీ కాంగ్రెస్, వార్డు 10: సౌగాని కొమురయ్య ఇండిపెండెంట్, వార్డు 11: ఆకుల నర్మధ కాంగ్రెస్, వార్డు 12: చొప్పరి జయశ్రీ బీజేపి, వార్డు 13: తెల్ల లక్ష్మీ ఇండిపెండెంట్, వార్డు 14: గడ్డి ప్రదీప్ బీఆర్ఎస్, వార్డు 15: విప్పల సాయిజ్యోతి పార్వడ్ బ్లాక్, వార్డు 16: కాంతాల జగన్ రెడ్డి కాంగ్రెస్, వార్డు 17: వేముల కవిత ఇండిపెండెంట్, వార్డు 18: వాసాల రమేష్ బీజేపి, వార్డు 19: సుధగోని మాధవి బీఆర్ఎస్, వార్డు 20: పర్వతం మల్లేషం ఇండిపెండెంట్, వార్డు 21: వరాల నర్సింగం కాంగ్రెస్, వార్డు 22: బండ రమణారెడ్డి బీజేపి, వార్డు 23: గుమ్మడి రాజ్ కుమార్ కాంగ్రెస్,వార్డు 24: ఓంటెల సత్యనారాయణ బీజేపి, వార్డు 25: గంట శ్రీనివాస్ కాంగ్రెస్, వార్డు 26: అంజన్ కుమార్ వైద్యుల కాంగ్రెస్, వార్డు 27: బోట్ల శ్యామల ఫార్వర్డ్ బ్లాక్, వార్డు 28: నున్సావత్ బాస్కర్ కాంగ్రెస్, వార్డు 29: సోమిడి వేణు ప్రసాద్ బీజేపి, వార్డు 30: కల్లెపల్లి శారధ కాంగ్రెస్, వార్డు 31: ఎస్ డి ముకద్దర్ ఉస్సెన్ బీఆర్ఎస్, వార్డు 32: షేక్ యూసుఫ్ బీఆర్ఎస్, వార్డు 33: హీనా అఫ్రీన్ కాంగ్రెస్, వార్డు 34: సమీనా పర్వీన్ ఇండిపెండెంట్, వార్డు 35: సాధవేణి సుజాత బీజేపి,వార్డు 36: తోట అనిల్ బీజేపి, వార్డు 37: కేఎపిపి చంద్ర బీజేపి, వార్డు 38: దేవసాని సరస్వతి బీజేపి, వార్డు 39: మాసం గణేష్ ఇండిపెండెంట్, వార్డు 40: నలువాల పుష్పలత బీఆర్ఎస్, వార్డు 41: వేనంక రేణుక బీజేపి, వార్డు 42: వై. సునీల్ రావు బీజేపి, వార్డు 43: పొన్నం లక్ష్మీ గౌడ్ బీజేపి, వార్డు 44: చాడగొండ కవిత కాంగ్రెస్, వార్డు 45: గుగ్గిళ్ల జయశ్రీ బీఆర్ఎస్, వార్డు 46: మల్లిఖార్జున్ రాజేంధర్ ఇండిపెండెంట్, వార్డు 47: గాజ రమా బీజేపి, వార్డు 48: కర్ర పద్మ బీజేపి, వార్డు 49: ఎన్నం లక్ష్మీ ప్రకాష్ బీజేపి, వార్డు 50: బోయినపల్లి ప్రవీణ్ కుమార్ బీజేపి,వార్డు 51: బండారి వేణు బీజేపి, వార్డు 52: సరిల్ల రాజకుమారి ఇండిపెండెంట్ , వార్డు 53: కొంపెల్లి స్వేత బీజేపి, వార్డు 54: గొట్టెముక్కుల ఉమ రాణీ బీజేపి, వార్డు 55: గుగ్గిళ్లపు మంజూల బీజేపి, వార్డు 56: తాటి ప్రభావతి బీజేపి, వార్డు 57: రమ్య శ్రీ బీజేపి, వార్డు 58: సర్ధార్ రవీంధర్ సింగ్ బీఆర్ఎస్, వార్డు 59: మహ్మద్ మాజిద్ ఉస్సెన్ ఇండిపెండెంట్, వార్డు 60: నసీమ్ సుల్తానా ఎంఐఎం, వార్డు 61: మహ్మద్ ఆథీఫ్ ఎంఐఎం, వార్డు 62: పెద్దపల్లి శ్రీ లేఖ బీజేపి, వార్డు 63: దేశ శిల్ప బీజేపి, వార్డు 64: శ్రీజా పడాల కాంగ్రెస్, వార్డు 65: మోసిన్ మొహియుద్దీన్ ఎంఐఎం, వార్డు 66: వంగల పవన్ కుమార్ బీజేపి, ఇవీ డివిజన్ వారీ గెలుపొందిన అభ్యర్థుల పూర్తి జాబితా.

## ఆంగ్లభాష దినోత్సవ కార్యక్రమం




పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):

మహబూబాబాద్ జిల్లా, శుక్రవారం రోజున జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల గూడూరు నందు, ఆంగ్ల భాష దినోత్సవం సందర్భంగా, జిల్లా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాల లో 6వ, తరగతి నుండి 10వ, తరగతి విద్యార్థిని విద్యార్థులతో కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఆంగ్ల భాష ఉపాధ్యాయులు ఎం.శరత్ బాబు, గుర్రాల వెంకటేశ్వర్ లచే ఈ కార్యక్రమాలు రూపొందించారు. ఎం. శరత్ బాబు ఆంగ్లభాష ఉపాధ్యాయుడు మాట్లాడుతూ ఆంగ్ల భాష నేర్చుకోవడం చాలా సులభమని, నిత్యజీవితంలో మనం ఆంగ్ల భాష వినియోగించకుండా జీవించలేమని తెలిపారు. సరోజినీ నాయుడు జన్మదినం ఆంగ్ల భాష దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. జి. వెంకటేశ్వర్లు ఆంగ్లభాష ఉపాధ్యాయుడు మాట్లాడుతూ ఆంగ్ల భాషా అధ్యయనం ద్వారా విషయపరిజ్ఞానం పెంపొందుతాయని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను సులభంగా అధిరోహించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్యనారాయణ మాట్లాడుతూ... ఆంగ్లభాషను ఇష్టంగా నేర్చుకోవాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఆంగ్ల భాష పరిజ్ఞానం లేకుండా, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పొందలేమని తెలిపారు. పార్ట్స్ ఆఫ్ స్పీచ్ రోల్ ప్లే, కన్వర్జేషన్, పోయెమ్స్, డ్రామా మొదలైన ప్రదర్శనలను విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు బి. సదాశివ, శ్రీ హరి శంకర్, ఈ సునీత, జి శ్రీనివాస్, ఎం. శ్రీధర్, వి. రాజు, డి. అనిల్ కుమార్, యాకలక్ష్మి, బీ. సులోచన, పి. ప్రమీల, టి. సంధ్యారాణి, ఈ. సంధ్యారాణి, పి. రవికుమార్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## బోధన్ గోషాలకు హనుమాన్ ఆవు దూడలను అప్పగింత.



కోటగిరి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 13.

పోతంగల్ మండలంలోని హంగార్గ గ్రామంలో ఉన్న ఆలయానికి సంబంధించిన ఆవు దూడలను బోధన్ గోశాలకు తరలించారు. ఆలయానికి సంబంధించిన ఆవు దూడలు బోధన్ గోశాలకు తరలిస్తున్నట్లు సర్పంచ్ నీరడి ఉదయ్ భాస్కర్ తెలిపారు. పంట పొలాలను మేస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్నాయన్నారు, రోడ్ల పై వాహన దారులకు ఇబ్బందులకు గురి చేస్తున్నాయానీ వీటిని గోశాలకు తరలిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఉపసర్పంచ్ గోపి యువకులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## తిలింగ సంగమేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి మహోత్సవం

– చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆహ్వానం



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 13, తెలంగాణ పత్రిక

శ్రీశ్రీశ్రీ తిలింగ సంగమేశ్వర స్వామి దేవస్థానం, విలాసాగర్‌లో మహాశివ రాత్రి మహోత్సవ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆహ్వానించడం జరిగింది. విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు కూడా ఆహ్వానించడం జరిగింది. దాంట్లో భాగంగా ఈ శివరాత్రి మహోత్సవ కార్యక్రమానికి చొప్పదండి శాసనసభ్యులు విలాసాగర్ గ్రామానికి వచ్చి మహాశివరాత్రి కార్యక్రమంలో పాల్గొంటారు. కావున భక్తులందరూ పెద్ద ఎత్తున విలాసాగర్ త్రిలింగ సంగమేశ్వర స్వామి దేవస్థానంకు విచ్చేసి పెద్ద ఎత్తున విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాం.